


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 326 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 22 ఫిబ్రవరి 2025 | వెల : 4/-




## సచివాలయ నిర్మాణ ఖర్చు

# రూ. 1500 కోట్లు

- ప్రభుత్వానికి విజిలెన్స్ నివేదిక
- బిల్లులు మంజూరు చేయకుండానే నిధులను విడుదల చేసినట్లు గుర్తింపు
- రూ. 320 కోట్లకు పైగా నిధుల విడుదలకు ఎలాంటి ఆధారాలు లేవు
- ఇప్పటివరకు ప్రభుత్వం సెక్రటేరియట్ వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్ ఇవ్వలేదు.

హైదరాబాద్

సచివాలయ నిర్మాణం, వ్యయం అంశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన సచివాలయానికి వెచ్చించిన నిధులు, నిర్మాణం, నాణ్యత, ఐటీ పరికరాల కొనుగోలు అంశాలను తేల్చాలని విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. సర్కారు ఆదేశాలతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం వింగ్‌ల వారిగా విచారణ మొదలుపెట్టింది. అయితే, ఈ విచారణలో సచివాలయం నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగినట్లు - మిగతా3లో

# ఆర్థికాభివృద్ధే మహిళా సమాఖ్య లక్ష్యం



- దేశంలోనే మొదటిసారి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉంది
- ఈ ప్రభుత్వంలో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఉంటుంది
- రాష్ట్రంలో మహిళా శక్తి 67 లక్షల మంది ఉన్నారు
- 600 ఆర్టీసీ బస్సులకూ మహిళలను యజమానులను చేశాం
- కేసీఆర్ అలా చేయకపోయి ఉంటే చంద్రబాబుతో పంచాయితీ ఉండకపోయేది
- రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- జగన్‌కు కేసీఆర్ పంచభక్ష పరమాన్నం పెట్టారని రేవంత్ రెడ్డి విమర్శ

నారాయణపేట

అన్నిరంగాల్లో మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నారాయణపేటలో శుక్రవారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దేశంలోనే మొదటిసారి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రభుత్వంలో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలు ఆత్మగౌరవంతో బతుకుతారని తమ ప్రభుత్వం ప్రగాఢంగా నమ్ముతోందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా స్వయం సహాయక సంఘాలను పునరుద్ధరించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో - మిగతా3లో



## జమ్మూకశ్మీర్‌పై ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితం

- భారత్ తీవ్ర అభ్యంతరం
- ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితం
- ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు
- ఎర్డోగాన్ వ్యాఖ్యలపై టర్కీ అంబాసిడర్‌కు భారత్ తీవ్ర నిరసన
- జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగం
- భారత్‌కు వ్యతిరేకంగా చొరబాట్లు, సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ ప్రేరేపిస్తోంది



## భారత్‌కు అమెరికా సాయం.. బంగ్లాకు మళ్లిందా?

- అమెరికా 21 మిలియన్ డాలర్ల సాయం.. కొత్త మలుపు
- ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో బీజేపీ-కాంగ్రెస్‌లు పరస్పరం విమర్శలు గుప్పించుకుంటున్న సంగతి తెలిసిందే.
- ఆ సాయాన్ని బంగ్లాదేశ్‌కు మళ్లించారంటూ ఓ జాతీయ మీడియా సంస్థ నుంచి కథనం



## టెస్లా కంపెనీ కోసం రాష్ట్రాలు పోటీ

- టెస్లా ఇండియాలో వ్యాపారం ప్రారభించబోతోంది
- ముందుగా కార్లు దిగుమతి చేసుకుని అమ్మబోతోంది
- 2026 నాటికి దేశవ్యాప్తంగా 5,000 రీస్టోర్ బ్రాండ్ స్టోర్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది
- త్వరలో ప్లాంట్ పెట్టేందుకు ఎలాన్ మస్క్ నిర్ణయించారు.
- టెస్లా ప్లాంట్ కోసం.. నాలుగైదు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి
- ఈవీ పాలసీలు మెరుగ్గా ఉన్న పలు రాష్ట్రాల విషయంలో టెస్లా ఆసక్తి చూపిస్తోంది

## యూఎస్‌ఏఐడీ నిధుల వ్యవహారం కలవరపెడుతోంది



- "యూఎస్ఏ కార్యకలాపాలు, ఫండింగ్‌కు సంబంధించి యూఎస్ అడ్మినేషన్ పేర్కొన్న విషయం మా దృష్టికి వచ్చింది
- ఇది తీవ్రంగా కలవరచే అంశం
- ఇది భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కిందకే వస్తుంది
- ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే

# అభివృద్ధి

- అవినీతికి పెద్దపీట వేశారు.. సీఎం రేవంత్‌పై కిషన్‌రెడ్డి ఫైర్
- తెలంగాణ భవిష్యత్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలు దిశానిర్దేశం చేసేవి
- కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది
- రేవంత్ ఇచ్చిన ఏ ఒక్క హామీని ఎందుకు అమలు చేయడం లేదు
- కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రానుంది
- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



మెదక్

తెలంగాణను కేసీఆర్ కుటుంబమంతా దోచుకుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా చేసుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మార్పు తెస్తామని చెప్పి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చారని కానీ ఆచరణలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి.. ప్రకటనలు ఫస్ట్ పేజీల్లో ఉన్నాయి.. పనులు మాత్రం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మంత్రుల్లో సఖ్యత లేదని చెప్పారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రానుందని జోస్యం చెప్పారు. శుక్రవారం మెదక్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మాత్రమే అన్ని స్థానాలకు పోటీచేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ భవిష్యత్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలు దిశానిర్దేశం చేసేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని - మిగతా3లో

# ఎల్‌ఆర్‌ఎస్ పేరుతో 50కోట్ల దోపిడీకి కాంగ్రెస్ ప్లాన్

- ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ చేస్తామని డబ్బులు వసూలు చేస్తారా?
- కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే కేంద్ర బడ్జెట్‌పై చర్చకు రావాలని సవాల్
- కాంగ్రెస్ పార్టీ బర్త్, డెత్ రెగ్యులరైజేషన్ స్కీంలను కూడా ప్రవేశపెడతారేమో
- కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు



పెద్దపల్లి

తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ చేస్తామని డబ్బులు వసూలు చేస్తారా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే కేంద్ర బడ్జెట్‌పై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి బండి సంజయ్ నేడు పెద్దపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఎల్‌ఆర్‌ఎస్ పేరుతో రూ.50వేల కోట్ల దోపిడీకి కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ చేస్తామని ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తారా?. ఎన్నికల సమయంలో మీరు ఇచ్చిన హామీ ఇదే(ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ చేస్తామని కాంగ్రెస్ నేతలు మాట్లాడిన వీడియో). ఇప్పుడు ఎందుకు మాట - మిగతా3లో

# టెస్లా కంపెనీ కోసం రాష్ట్రాలు పోటీ

**ముంబై :** టెస్లా ఇండియాలో వ్యాపారం ప్రారభించబోతోంది. ముందుగా కార్లు దిగుమతి చేసుకుని అమ్మబోతోంది. మెల్లగా ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఇంత కాలం అధిక దిగుమతి పన్నుల కారణంగా టెస్లా కంపెనీ భారత్ లో కార్ల అమ్మకాలు చేపట్టలేదు. ఇప్పుడు ఇప్పుడు 40,000 డాలర్ల కంటే ఎక్కువ ధర ఉన్న హై-ఎండ్ కార్లపై కస్టమ్స్ సుంకాన్ని 110 శాతం నుంచి 70 శాతానికి కేంద్రం తగ్గించింది. దీంతో ఇండియాలో కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించారు. . టెస్లా కంపెనీ కార్ల అమ్మకాలు మన దేశంలో ముందుగా మొదలవుతాయి. దీని కోసం ఇతర దేశాలలో ఉత్పత్తి అయిన ఆ కంపెనీ కార్లను దిగుమతి చేసుకుంటారు. జర్మనీ ప్లాంట్ నుంచి కార్లను ఇండియాకు దిగుమతి చేయనున్నారు. టెస్లా పవర్ ఇండియా పేరుతో పాత బ్యాటరీలను రీకండిషన్ చేయడానికి, విక్రయించడానికి తన బ్యాటరీ బ్రాండ్ రీస్టోర్‌ను ఇటీవలే ప్రారంభించింది. 2026 నాటికి దేశవ్యాప్తంగా 5,000 రీస్టోర్ బ్రాండ్ స్టోర్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది. త్వరలో ప్లాంట్ పెట్టేందుకు ఎలాన్ మస్క్ నిర్ణయించారు. మస్క్ మాత్రం వ్యాపార ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల టెస్లా కారు ధరలు తగ్గడంతో పాటు పెద్ద మార్కెట్‌ను ఆకర్షించగలుగుతుంది. భారత్ ప్రభుత్వం కూడా ఈవీ ఉత్పత్తికి ప్రోత్సాహకాలు అందిస్తున్నందున అవకాశాలు అందిపుచ్చుకోవాలని అకుంటోంది. టెస్లా ప్లాంట్ కోసం.. నాలుగైదు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన .. ఈవీ పాలసీలు మెరుగ్గా ఉన్న పలు రాష్ట్రాల విషయంలో టెస్లా ఆసక్తి చూపిస్తోంది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు,




తెలంగాణ రాష్ట్రాలు టెస్లాను తమ రాష్ట్రానికి ఆహ్వానించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. భూమితో పాటు పారిశ్రామిక రాయితీలు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. మస్క్ పెట్టుబడి ప్రకటన చేశారు కానీ.. ప్లాంట్ పెడతారా.. ప్లాంట్ ఎప్పుడు పెడతారు అన్నది మాత్రం చెప్పలేదు. టెస్లా కోసం తెలుగు రాష్ట్రాలు కూడా గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది. కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చినందున.. మరో సారి అలాంటి పెట్టుబడి తీసుకు వస్తే.. ఆటోమోబైల్ హబ్ గా మారే అవకాశం ఉంది. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకునే చాన్స్ ఉంది. అయితే గుజరాత్ కూడా రేసులో ఉంది. ఎలాన్ మస్క్ ఏ రాష్ట్రం వైపు మొగ్గ చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది. అన్ని రాష్ట్రాలు తమ రాష్ట్రంలోనే ప్లాంట్ పెట్టేలా ప్రయత్నించనున్నాయి. తెలంగణ కూడా గట్టిగా ప్రయత్నిస్తోంది.

# పార్టీ ఇమేజ్ కే కాషాయం ప్రాధాన్యం

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని న్యూఢిల్లీకి తదుపరి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేశారు. న్యూఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా పేరును బీజేపీ ప్రకటించింది. బుధవారం సాయంత్రం రాజధానిలో బీజేపీ లేజిస్లేటివ్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పేరును బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించింది. రేఖ గుప్తాను ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే రేఖాగుప్తా తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ వెంటనే సీఎం సీటును జాక్ పాట్ గా కొట్టేశారు. ఆమె షాలిమార్ బాగ్ అసెంబ్లీ నియోజక వర్గ నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దీంతో బీజేపీ 27ఏళ్ల కలను సాకారం చేసుకుంది.వాస్తవానికి బీజేపీలో సీఎంల ఎంపిక సాఫీగా కొనసాగుతుంది. ఎంత మంది సీనియర్లు సీఎం సీటు కోసం పోటీ పడినప్పటికీ వారందరినీ కూల్ చేసి.. ఆ పార్టీ పెద్దలైన మోదీ, అమిత్ షా ఎవరికి సీఎం పదవి అప్పగించాలని అనుకుంటారో వారికే అప్పగిస్తారు. ఈ క్రమంలోనే ఢిల్లీలో రేఖా గుప్తాకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న రాజధాని ఢిల్లీకి ఫస్ట్ టైం ఎమ్మెల్యేను సీఎంగా బీజేపీ ప్రకటించడంతో రాజకీయ వర్గాలు ఆసక్తిగా గమనించాయి. చాలా మంది సీనియర్ నేతలను కాదని ఈమెకు బీజేపీ అధిష్టానం ఇంత ప్రియారిటీ ఇచ్చిందో అని ఆలోచనలో పడ్డారు. ఎమ్మెల్యేగా కూడా రాజకీయ అనుభవం లేని మహిళను సీఎం స్థానంలో కూర్చోబెట్టడంలో బీజేపీ హైకమాండ్ ప్లాన్ ఏంటని అనుకుంటున్నారు. రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుంచి రాజకీయ వర్గాల్లో ఈ ప్రశ్నలు చక్కర్లు కొడుతున్నాయి.ఢిల్లీలో 48 స్థానాల్లో బీజేపీ గెలిచినప్పటి నుంచి ఢిల్లీ సీఎం వీళ్లు అవుతారంటూ చాలా మంది పేర్లు వినిపించాయి. కానీ బీజేపీ మొదటి నుంచే మహిళను సీఎం చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో బన్సూరీ స్వరాజ్, స్మృతీ ఇరానీ పేర్లు తెరమీదకు వచ్చాయి. కానీ అనూహ్యంగా రేఖా గుప్తా పేరును బీజేపీ హైకమాండ్ ప్రకటించింది. సీఎం పదవి కోసం చాలా మంది వారసులు పోటీ పడ్డారు. కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేశ్ వర్మతో పాటు



సుష్మస్వరాజ్ కూతురు కూడా లైన్లో ఉన్నారు. కానీ వారందరినీ కాదని రేఖా గుప్తాను అవకాశం ఇచ్చారు.అంతకు ముందు మహారాష్ట్ర, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో కూడా ఊహించని పేర్లను ప్రకటించారు మోదీ, షా. మధ్యప్రదేశ్ సీఎంగా శివరాజ్ సింగ్ చౌహాన్ ను కాదని మోహన్ యాదవ్ ను సెలక్ట్ చేశారు. చౌహాన్ కు మధ్యప్రదేశ్ లో భారీ క్రేజ్ ఉంది. అయినా సరే ఆయనను కేంద్రానికే పరిమితం చేశారు. కొత్త నాయకత్వానికి అవకాశం అందించారు. రాజస్థాన్ లో వసుంధర రాజే వంటి వారు గట్టిగా ఒత్తిడి తెచ్చినప్పటికీ భజన్ లాల్ శర్మకు ఛాన్స్ ఇచ్చారు. మహారాష్ట్రలో దేవేంద్ర ఫడ్నవీస్ కు అవకాశం ఇవ్వడానికి ఆయన సీఎంగా చేసి.. డిప్యూటీ సీఎంగా ఉండటానికి ఏ మాత్రం సంకోచించకపోవడమే కారణం. హర్యానాలో కూడా నాయబ్ సింగ్ సైనీకి అవకాశం కల్పించారు.మోదీ, అమిత్ షాల వెనుక ఈ సెలక్షన్ పద్ధతి పార్టీ బలోపేతం కావాలి కానీ నాయకులకు వ్యక్తిగత ఇమేజ్ పెరగకూడదన్న కారణం ఉందని అనుకోవచ్చు. బీజేపీ ప్రస్తుత ముఖ్యమంత్రులంతా కూడా ఓ రకంగా పాపులారిటీ లేని వారే. ఒక్క ఆదిత్యనాథ్ మాత్రమే ప్రస్తుతం కాస్త ఇమేజ్ ఉన్న ముఖ్యమంత్రి. పార్టీ కన్నా ఎక్కువగా ఏ నేత బీజేపీలో పాపులర్ కాకూడదన్నది బీజేపీ అగ్రనేతల వ్యూహం అని అంటున్నారు.

# లక్ష కోట్లతో ఇండియా అప్పు తీరిపోతుందే

**న్యూఢిల్లీ :** చదువుతుంటే సినిమా గుర్తుకు వస్తోంది కదూ. కానీ పై ఉపోద్ఘాతం సినిమా గురించి కాదు. కాల్పానిక సాహిత్యం అంతకన్నా కాదు. మొత్తంగా బ్యాంకుల్లో ఉండిపోయిన డబ్బు.. ఎవరు తీసుకోవడానికి ముందుకు రాని డబ్బు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వేల కోట్లు ఉన్నాయి.. అవి సంవత్సరాలుగా అందులోనే మూలుగుతున్నాయి. ఓ నివేదిక ప్రకారం చాలామంది డబ్బులను పొదుపు చేసి మర్చిపోవడంతో అవన్నీ కూడా ఇన్ ఆక్టివ్ మోడ్ లోకి వెళ్లిపోతాయి. దీనినే బ్యాంకింగ్ పరిభాషలో నిర్వహణ లేని సొమ్ము అని పిలుస్తారు. అయితే క్లెయిమ్ చేయని డబ్బు కొన్ని వేల కోట్ల వరకు ఉంటుందట. ఆ డబ్బు సేవింగ్స్, కరెంట్ అకౌంట్స్, టర్మ్ డిపాజిట్లు, లైఫ్ ఇన్సూరెన్స్ వంటి పాలసీల్లో ఉందట. బ్యాంకు డిపాజిట్లలో 62,000 కోట్లు, స్టాక్స్ లో 25 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్స్ లో 35వేల కోట్లు, ఈపీఎఫ్ లో 48 వేల కోట్లు, ఇన్సూరెన్స్ లో 21,500 కోట్ల రూపాయల నగదు ఉందట. ఇదంతా కలిపి లక్ష కోట్లు పై మాటే ఉందట.. అయితే ఈ డబ్బును కేంద్రం తీసుకోవడానికి అవకాశం లేకపోవడంతో అలానే ఉంటున్నదట. నిబంధనలు అందుకు అంగీకరించకపోవడంతో ఆ డబ్బు చాలా సంవత్సరాలుగా ఇన్ యాక్టివ్ మోడ్ లో ఉంటున్నదట.యాక్టివ్ మోడ్ లో ఉన్న డబ్బును ప్రభుత్వం తీసుకోవడానికి ఉండదు. నిబంధనలు కూడా అందుకు అంగీకరించవు. ఆ డబ్బును ఇతర మార్గాలకు మళ్లించే అవకాశం కూడా లేదు. ఆ డబ్బును ఏం చేస్తారనేది ఇప్పటివరకు తెలియదు. అయితే ఈ డబ్బు కనుక ప్రభుత్వం చేతికి వస్తే చాలావరకు అప్పు తీరుతుంది.. ప్రస్తుతం మన దేశపు అప్పు లక్షల కోట్లను దాటింది. ప్రభుత్వాలు పంచుట పథకాలకు పన్నులను మళ్లిస్తున్న




నేపథ్యంలో కీలక రంగాలకు కేటాయింపులు లేకుండా పోయాయి. ఫలితంగా అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు తేవాల్సి వస్తోంది. ఆ అప్పులను దీర్ఘకాలిక వడ్డీ కింద చేర్చి.. ప్రతి ఏడాది కిస్తీల మాదిరిగా చెల్లించాల్సి వస్తోంది. అయితే ప్రభుత్వానికి గనక ఇలా మూలుగుతున్న డబ్బు చేరితే అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టవచ్చు. లేదా దేశం తెచ్చిన అప్పును కొంతలో కొంత తీర్చవచ్చు.. దానివల్ల ప్రభుత్వాలకు పన్నులు పెంచే అవకాశం ఉండదు. ధరలను పెంచే అవకాశం ఉండదు. పైగా పన్నులను తగ్గించవచ్చు. ధరల స్థిరీకరణ పై కూడా సమగ్రమైన నిర్ణయం తీసుకోవచ్చు. అయితే ఈ డబ్బు కొన్ని సంవత్సరాలుగా అలానే ఆయా విభాగాలలో ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ ఈ డబ్బు గనుక ప్రభుత్వం తీసుకోవాలి అనుకుంటే నిబంధనలను సరళతరం చేయవచ్చు. అయితే ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుంటుందా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. మొత్తానికి ఇంత డబ్బు మూలుగుతున్న విషయం బయటకి తెలియడంతో జనాల్లో విస్తృతమైన చర్చ మొదలైంది.. ఆ డబ్బును బయటికి తీసుకొచ్చి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తే దేశం బాగుపడుతుందని నెటిజన్లు పేర్కొంటున్నారు.

## జమ్ముకశ్మీర్‌పై ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితం..




**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌కు సంబంధించి పాకిస్థాన్ పర్యటనలో తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితమని, ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌దీప్ జైశ్వాల్ అన్నారు. వారంవారం జరిపే మీడియా సమావేశంలో జైశ్వాల్ శుక్రవారంనాడు మాట్లాడుతూ, ఎర్డోగాన్ వ్యాఖ్యలపై టర్కీ అంబాసిడర్‌కు భారత్ తీవ్ర నిరసన తెలియజేసిందని చెప్పారు. భారతదేశ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారానికి సంబంధించి ఎర్డోగాన్ వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, భారత్‌కు వ్యతిరేకంగా చొరబాట్లు, సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ ప్రేరేపిస్తోందని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాద విధానమే జమ్మూకశ్మీర్‌కు అసలైన ముప్పని అన్నారు.


**ఎర్డోగాన్ ఏమన్నారు?**

పాక్‌లో రెండ్రోజుల అధికార పర్యటనలో భాగంగా ఎర్డెగోన్ కశ్మీర్ అంశంపై మాట్లాడారు. కశ్మీర్ సమస్యను ఇండియా, పాకిస్థాన్ చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, కశ్మీర్ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ఐక్యరాజ్యసమితి తీర్మానానికి అనుగుణంగా ఉభయదేశాలు చర్చించుకోవాలన్నారు. కశ్మీర్ సోదరులకు తాము సంఘీభావం తెలుపుతున్నట్టు ఆయన ప్రకటించారు.

**జమ్మూకశ్మీర్‌పై భారత్ వైఖరి ఏమిటి?**

కేంద్ర పాలత ప్రాంతాలైన జమ్ము, కశ్మీర్, లద్దాఖ్‌లు భారతదేశంలో అంతర్భాగమని భారత్ పదేపదే స్పష్టం చేస్తోది. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను 2019 ఆగస్టు 5న రద్దు చేసి, రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. తిరిగి రాష్ట్ర హెూదా కల్పించే దిశగా ఇటీవల జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు సైతం నిర్వహించింది. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

## భారత్‌కు అమెరికా సాయం.. బంగ్లాకు మళ్లిందా?




**న్యూఢిల్లీ:** అమెరికా 21 మిలియన్ డాలర్ల సాయం వ్యవహారం.. కొత్త మలుపు తిరిగింది. ఆ సాయం భారత సార్వత్రిక ఎన్నికలను ప్రభావితం చేసేందుకేనన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో బీజేపీ-కాంగ్రెస్‌లు పరస్పరం విమర్శలు గుప్పించుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ లోపు ఆ సాయాన్ని బంగ్లాదేశ్‌కు మళ్లించారంటూ ఓ జాతీయ మీడియా సంస్థ నుంచి కథనం వెలువడంది. దాని ఆధారంగా బీజేపీ-కాంగ్రెస్‌లు పరస్పర ఆరోపణలతో మండిపడుతున్నాయి. భారత్‌లో ఓటింగ్ శాతం పెంపు కోసం ఇచ్చిన ఆ నిధులను బంగ్లాదేశ్‌లో ఓ ప్రాజెక్టు వినియోగించారన్నది ఆ కథనం సారాంశం?. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ దీనిని ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసి.. బీజేపీ, ఆ పార్టీ అనుకూల మీడియాపై విరుచుకుపడ్డారు. దానిని షేర్ చేస్తూ ప్రతిపక్ష కాంగ్రెస్ బీజేపీపై నిప్పులు చెరుగుతోంది. అయితే.. ఆ కథనాన్ని ఫేక్ అంటూ బీజేపీ ఖండించింది. భారత్ లో ఎవరినో గెలిపించడానికి గత అధ్యక్షుడు జో బైడెన్ 21 మిలియన్ డాలర్ల(రూ.182 కోట్ల నిధులు) కేటాయించారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఓటింగ్‌ను పెంచడంద్వారా భారత ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు బైడెన్ ప్రయత్నించారని ట్రంప్ విమర్శించారు. అందుకే డోజ్ దానిని రద్దు చేసిందని సమర్థించుకున్నారు. ఈ ట్రంప్ వ్యాఖ్యలపై భారత్‌లో దుమారం రేగింది. విదేశీ సంస్థల చేతుల్లో రాహుల్ గాంధీ కీలుబొమ్మలా మారారని బీజేపీ ధ్వజమెత్తగా.. ట్రంప్‌వి అర్థం లేని ఆరోపణలని కాంగ్రెస్ తిప్పికొట్టింది. ట్రంప్ వ్యాఖ్యలతో 2024 ఎన్నికల్లో విదేశీ శక్తులు పని చేస్తున్నాయని అప్పట్లో ప్రధాని మోదీ చేసిన ఆరోపణలు నిజమని తేలిందని బీజేపీ పేర్కొంది. విదేశీ శక్తులతో కలిసి రాహుల్ గాంధీ.. భారత్ వ్యూహాత్మక, భౌగోళిక ప్రయోజనాలను దెబ్బతీయాలని చూశారని బీజేపీ ఐటీ సెల్ హెడ్ అమిత్ మాలవీయ విమర్శించారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలు అర్థం లేని ఆరోపణలేనని కాంగ్రెస్ కొట్టిపారేసిం ది. యూఎస్ ఎయిడ్ ద్వారా దశాబ్దాలుగా భారత్‌లోని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు అందిన సాయంపై శ్వేత పత్రాన్ని కేంద్రం విడుదల చేయాలని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ డిమాండు చేశారు. ఇతర దేశాలకు ఇచ్చే నిధుల్లో కోత విధిస్తూ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ఫిబ్రవరి 16న జాబితా ప్రకటించింది. అందులో భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు ఉద్దేశించిన నిధులను రద్దు చేసినట్లు ప్రకటించింది. డోజ్ నిర్ణయం.. భారత్‌లో రాజకీయ వివాదానికి దారి తీసింది.

## యూఎస్‌ఏఐడీ నిధుల వ్యవహారం కలవరపెడుతోంది

**న్యూఢిల్లీ:** భారతదేశంలోని ఎన్నికల ప్రక్రియలో జ్యోకం చేసుకునేందుకు గత బైడెన్ ప్రభుత్వం 21 మిలియన్ డాలర్లు కేటాయించడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుమానాలు వ్యక్తం చేయడం, అక్కడ ఎవరో ఎన్నిక కావాలని ప్రయత్నం చేసినట్టు ఉందని వ్యాఖ్యనించడంపై భారత విదేశాంగ శాఖ శుక్రవారంనాడు స్పందించింది. అమెరికా కార్యకలాపాలు, ఫండింగ్‌కు సంబంధించి యూఎస్ అడ్మినేషన్ సమాచారం తీవ్రంగా కలవరపెడుతోందని ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ అన్నారు. "యూఎస్ఏ కార్యకలాపాలు, ఫండింగ్‌కు సంబంధించి యూఎస్ అడ్మినేషన్ పేర్కొన్న విషయం మా దృష్టికి వచ్చింది. ఇది తీవ్రంగా కలవరచే అంశం. ఇది భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కిందకే వస్తుంది. దీనిపై సంబంధిత శాఖలు, ఏజెన్సీలు పరిశీలిస్తున్నాయి. ఇప్పటికిప్పుడు దీనిపై వ్యాఖ్యానించడం తొందరపాటే అవుతుంది. సంబంధిత అధికారులు పరిశీలించిన తర్వాత దీనిపై అప్డేట్‌తో మీ ముందుకు వస్తాం" అని మీడియాతో మాట్లాడుతూ రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. డొనాల్డ్ ట్రంప్ గురువారంనాడు వాషింగ్టన్ డీసీలో జరిగిన రిపబ్లికన్ గవర్నర్స్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతూ, భారత్‌లో ఎన్నికల కోసం మనం 21 మిలియన్ డాలర్లు ఎందుకు కేటాయించాలి? మనకే చాలా సమస్యలు ఉన్నాయి. మనం మన ఎన్నికల గురించి చూసుకోవాలి. భారత్‌లో ఎన్నికల కోసం 21 మిలియన్ డాలర్లు కేటాయించిన విషయం మీకు తెలుసా? అక్కడే ఎవరో ఎన్నిక కావాలని ప్రయత్నించినట్టు కనిపిస్తోంది. ఇది కిక్‌బ్యాక్ స్కీమ్‌లా కనిపిస్తోంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. దీనికి ముందు ఫిబ్రవరి 16న అమెరికా డోజ్ శాఖ యూఎస్‌ఏఐడీ నిధుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. పొదుపు చర్యల్లో భాగంగా భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఉద్దేశించి 21 మిలియన్ డాలర్ల నిధులను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. కాగా, యూఎస్‌ఏఐడీ నిధులు భారత్‌లో ఎవరికి చేరాయో చెప్పాలనే డిమాండ్లు భారత్‌లో మొదలయ్యాయి. బీజేపీ, కాంగ్రెస్ మధ్య వివాదానికి కూడా దారితీసింది. కాంగ్రెస్ హయాంలో యూపీఏ ప్రభుత్వానికి, ఎన్జీఓలకు మిలియన్ డాలర్ల నిధులు అందాయని బీజేపీ విమర్శలు గుప్పించింది. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక నిధుల రాకడ తగ్గిందని ఆ పార్టీ నేతలు తెలిపారు. అయితే ఈ వాదనను కాంగ్రెస్ కొట్టివేసింది. ట్రంప్ చేసిన ఆరోపణల్లో అర్థం లేదని, యూఎస్‌ఏఐడీ నిధులు ఎవరెవరికి అందాయనే వివరాలతో ఆయన శ్వేతపత్రం విడుల చేయాలని డిమాండ్ చేసింది.

# ఆర్థికాభివృద్ధే మహిళా సమాఖ్య లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

మహిళా శక్తి 67 లక్షల మంది ఉన్నారని చెప్పుకొచ్చారు. 600 ఆర్టీసీ బస్సులకూ మహిళలను యజమానులను చేశామని గుర్తుచేశారు. వెయ్యి మెగావాట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేలా మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవడానికి శిల్పారామం వద్ద స్టాల్స్ ఏర్పాటు చేసి ఇచ్చామన్నారు. త్వరలోనే మహిళా స్వయం సహాయక సంఘాలకు ఏడాదికి రెండు చీరలు కానుకగా ఇవ్వనున్నామని ప్రకటించారు. సొంత ఆడబిడ్డలకు అందించినట్లు నాణ్యమైన చీరలను అందించనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

**పాఠశాలలపై ప్రత్యేక దృష్టి..**

రూరల్, అర్బన్ అనే తేడా లేదు.. తెలంగాణలో మహిళలంతా ఒక్కటే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చుకుందామని తెలిపారు. మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చేందుకు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మహిళల అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలన్నా అందించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. నిధులు తాము ఇస్తాం.. నిర్వహణ మీరు చేయాలని అన్నారు. గుడిని ఎంత పవిత్రంగా నిర్వహించుకుంటామో బడిని కూడా అలాగే నిర్వహించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**తెలంగాణ జల దోపిడీకి అక్కడే అంకురార్పణ జరిగంది**

కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఇప్పుడు చంద్రబాబుతో పంచాయితీ ఉండకపోయేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రగతి భవన్‌లో జగన్‌ను అధికార లాంఛనాలతో ఆహ్వానించి, పంచభక్ష పరమాన్నం పెట్టారని విమర్శించారు. రాయలసీమ ఎత్తిపోతల ద్వారా తెలంగాణ జల దోపిడీకి అక్కడే అంకురార్పణ జరిగిందని ఆరోపించారు. "ఈ పాపం మీది కాదా కేసీఆర్" అని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి చెప్పులు మోసింది, ఊడిగం చేసింది కేసీఆర్ కాదా అన్నారు.
లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కేసీఆర్ వేల కోట్ల రూపాయలు మింగారని ఆరోపించారు. లక్ష కోట్ల రూపాయలు పెట్టి ప్రాజెక్టు కడితే అది కూలిపోయిందని మండిపడ్డారు. లగచర్లలో గొడవ పెట్టాలని చూశారని, కలెక్టర్‌ను చంపాలని చూశారని సంచలన ఆరోపణలు చేశారు. మా పాలమూరు ప్రాంతానికి పరిశ్రమలు రావొద్దా? ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు.



గట్టిగా కొడతానని కేసీఆర్ ఇటీవల అంటున్నారని, కొట్టడానికి అదేమైనా ఫుల్లా? హాఫా? అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కొట్టాల్సింది తనను కాదని, తప్పు చేస్తున్న ఆయన కొడుకు, అల్లుడిని కొట్టాలని వ్యాఖ్యానించారు. గట్టిగా కొడితే తమ పార్టీ కార్యకర్తలు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని నిలదీశారు. కేసీఆర్‌కు ఎంపీ పదవి పాలమూరు ప్రజల బిక్షే అన్నారు.

**ప్రాజెక్టుల రీ డిజైన్ పేరుతో దోపిడీకి పాల్పడ్డారు**

ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో దోపిడీకి పాల్పడ్డారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన చోటే ఓట్లు అడగాలని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని, అందుకు తాము సిద్ధమని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న చోట కాంగ్రెస్ ఓట్లు అడుగుతుందని, డబుల్ బెడ్రూంలు ఉన్న చోట బీఆర్ఎస్ అడగడానికి సిద్ధమా? అని సవాల్ చేశారు. పాలమూరు పేదరికాన్ని చూపించి కేసీఆర్ మార్కెటింగ్ చేసుకున్నారని ఆరోపించారు. తనపై కోపంతో కేసీఆర్ పాలమూరుపై కక్ష కట్టారని విమర్శించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్టులపై తాను దృష్టి సారించానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కృష్ణా నీటిని తరలించుకుపోతుంటే కేసీఆర్ మౌనంగా ఉన్నారని విమర్శించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవలేదని, 2024 లోక్ సభ ఎన్నికల్లో ఎంపీ సీట్లు ఒక్కటి కూడా రాలేదని గుర్తు చేశారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదు, అదో పార్టీయా అని ఎద్దేవా చేశారు.

**మీ బిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటే పంచాయితీ పెట్టాలని చూస్తున్నారు**

మీ బిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటే కొంతమంది పంచాయితీ పెట్టాలని చూస్తున్నారని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. పాలమూరుకు ముఖ్యమంత్రి రూపంలో ఒక అవకాశం వచ్చిందని ఆయన అన్నారు. మన ఇంటి బిడ్డకు అవకాశమొస్తే కడుపులో కత్తులు పెట్టి చంపాలని చూస్తున్నారని విమర్శించారు. అలాంటి వారికి పాలమూరు యువత బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పనులు చేసే బాధ్యత తనదని, తనను కాపాడుకునే బాధ్యత మాత్రం పాలమూరు ప్రజలదే అన్నారు. మనకు మళ్లీ ఇలాంటి అవకాశం రాదని ఆయన అన్నారు. మనకు అవకాశం వచ్చినప్పుడే ప్రాజెక్టులు పూర్తి చేసుకుందామని అన్నారు. కొడంగల్‌లో ప్రాజెక్టులు తెచ్చి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించుకుందామని ఆయన అన్నారు.

**భూసేకరణను అడ్డుకోవద్దని విజ్ఞప్తి**

పాలమూరు ప్రజలు భూసేకరణను అడ్డుకోవద్దని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. భూములు కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇస్తామని అన్నారు. ఇక్కడ మీ బిడ్డ, మీ సోదరుడు ఉన్నాడని, కాబట్టి పరిహారం తప్పకుండా ఇస్తామన్నారు. నష్టపరిహారం ఇచ్చి, ఉద్దండపూర్ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను తీసుకుంటానని హామీ ఇచ్చారు. పాలమూరు ప్రజల కష్టాలను తీర్చకుంటే మీ బిడ్డ అధికారంలో ఉండి ఏం లాభమని వ్యాఖ్యానించారు.

**కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్చకు సిద్ధమా... ఏ సెంటరైనా వస్తాం: రేవంత్ రెడ్డి సవాల్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలన, తెలంగాణలో కాంగ్రెస్ 12 నెలల పాలనపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్చకు సిద్ధమా? అని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సవాల్ చేశారు. ఏ సెంటర్ అయినా, ఎప్పుడైనా, తాను, దామోదర రాజనర్సింహ వస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో, లోక్ సభ ఎన్నికల సమయంలో మోదీ ఇచ్చిన హామీలపై చర్చించుదామని ఆయన అన్నారు. అధికారంలోకి వస్తే విదేశాల్లోని నల్లధనం తీసుకొచ్చి దేశంలోని పేదలకు పంచుతానని నరేంద్ర మోదీ అధికారంలోకి రాకముందు చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఒక్కరి ఖాతాలలో అయినా వేశారా అని నిలదీశారు. పైగా నల్లధనం ఉన్నవారు మన దేశం విడిచి వెళ్లిపోయారని అన్నారు. విదేశాల్లోని నల్లధనం తెచ్చింది లేదు... పేదలకు ఇచ్చింది లేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ చెప్పారని, ఈ పన్నెండేళ్లలో 24 కోట్ల ఉద్యోగాలు వచ్చాయా? అని ప్రశ్నించారు. మోదీ, బీజేపీ ఇచ్చిన హామీలపై చర్చకు ప్రధాన మంత్రి బంట్రోతులు వస్తారా లేక ఆయనే లెక్క చెబుతారా? అని నిలదీశారు. తెలంగాణలో కేసీఆర్ ఒక రకంగా మోసం చేస్తే, ప్రధాని నరేంద్ర మోదీ మరో రకంగా చేశారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు చెప్పేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. కొడంగల్‌లో ప్రాజెక్టులు తెచ్చి నిరుద్యోగ సమస్యను పరిష్కరించుకుందామని అన్నారు.

# మరోసారి జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**హైదరాబాద్ :** జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీలో 15 మంది సభ్యులకు గాను 17 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎఐఎంఐ నుంచి 8 మంది, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు తమ నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. 15 మంది స్టాండింగ్ కమిటీలో ఎంఐఎం నుంచి 8, కాంగ్రెస్ నుంచి 7 సభ్యులు ఉండనున్నారు. బలం లేకపోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. గతంలో బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేయగా.... అధిష్టానం ఆదేశంతో నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారు. గత పదేళ్లుగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అవుతూ వస్తున్నాయి. అలాగే గత పదేళ్లలో తొలిసారి కాంగ్రెస్ కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీలో చోటు దక్కించుకున్నారు. కాగా.. జీహెచ్‌ఎంసీలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉంటే అందులో 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను ప్రతీ ఏడాది ఎన్నుకోవడం జరుగుతుంది. జీహెచ్‌ఎంసీలో




పాలనాపరంగా, కొత్త ప్రాజెక్ట్‌లకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నా మేయర్, డిప్యూటీ మేయర్ అనంతరం ఈ 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎంతో కీలకం. గడిచిన పదేళ్ల వ్యవధిలో ఇప్పటి వరకు జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగలేదు. ప్రతీసారి కూడా ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతూనే ఉంది. ఈ సారి కూడా సంఖ్యాబలం లేకపోవడంతో బీఆర్ఎస్ కార్పొరేటర్లు తప్పుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.

# అసలు ఇంతకీ తప్పు ఎవరిది?

ఐఏఎస్, ఐపీఎస్, అఖిలభారత సర్వీసు అధికారుల తీరుతెన్నులపై తెలంగాణ ముఖ్యమంత్రి ఆసక్తికరమైన అంశాన్ని లేవనెత్తారు. అధికారులు తమతో తప్పులు చేయించరాదని, నిష్పక్షపాతంగా ఉండాలని రేవంత్ రెడ్డి అనడం ఆహ్వానించదగ్గ పరిణామం. యాదృచ్ఛికమైన అంశం ఇంకోటి ఉందిక్కడ. రేవంత్‌రెడ్డికి రాజకీయ గురువుగా భావించే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైఖరి ఈ విషయంలో పూర్తి వ్యతిరేకం!. రెడ్‌బుక్ పేరుతో ఇప్పటికే ఏపీలో అరాచకం సృష్టిస్తున్న ఆయన తమది రాజకీయ పాలనేనని మొహమాటం లేకుండా పచ్చిగా... బహిరంగంగానే మాట్లాడుతుంటారు.
రిటైర్డ్ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణ రాసిన పుస్తకావిష్కరణ సభలో రేవంత్ అఖిలభారత సర్వీసు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాజకీయ నేతలు ఒక తప్పు చేయాలంటే.. అధికారులు మూడు తప్పులు చేద్దామంటున్నారని వ్యాఖ్యానించారు. తద్వారా రాజకీయ నేతలు అధికారులతో తప్పులు చేయిస్తున్నారని చెప్పకనే చెప్పినట్లయింది. ఆ పాయింట్ ఆధారంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ తదితరులు విమర్శలు చేశారు. విత్తు ముందా? చెట్టు ముందా? అన్నట్లు నేతల కారణంగా అధికారులు తప్పులు చేస్తున్నారా? లేక అధికారులు నేతలతో తప్పులు చేయిస్తున్నారా? చర్చనీయాంశం. నిజానికి ఇది రెండువైపుల నుంచి జరుగుతున్న తప్పే. రాజకీయ నేతలు అధికారంలోకి వచ్చేంత వరకూ ఒకలా.. ఆ తరువాత అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఇంకోలా ప్రవర్తిస్తున్నారన్న విమర్శ ఉంది. ఎన్నికల్లో గెలుపునకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి.. అధికారం దక్కితే పెట్టిన ఖర్చును ఎలాగోలా చక్రవడ్డీలతో రాబట్టుకోవాలని నేతలు యత్నిస్తూంటారు. ఈ క్రమంలో అధికారులు తమ మాట వినేలా చేసుకునేందుకు నేతలు అన్ని పన్నాగాలు పన్నుతూంటారు. చెప్పినట్లు వినని అధికారిని శంకరగిరి మాన్యాలు పట్టించేందుకూ వెనుకాడరు. ఇదిలా ఉంటే ఇంకోవైపు కొందరు అధికారులు ముఖ్యమంత్రిని తెగ పొగుడుతూంటే.. కొందరు మంత్రులతో గిల్లికజ్జాలకు దిగుతుంటారు. ముఖ్యమంత్రి, మంత్రి ఎవరైనా సమర్థులైన అధికారులను విస్తృ?త ప్రజా ప్రయోజనాల కోసం వాడుకోగలుగుతున్నారా? అంటే కొంచెం ఆలోచించాల్సి వస్తుంది. రాజకీయ నేతల్లో మాదిరిగానే అధికార యంత్రాంగంలోనూ రాజకీయాలు, వర్గాలు ఉన్నాయన్నది నిజం. ఉత్తరాది, దక్షిణాది, కులం, ఒకే రాష్ట్రంలోని ప్రాంతం వంటి అంశాల ఆధారంగా అధికారులు ఒకరినొకరు విభేదించుకున్న సందర్భాలు బోలెడు. అఖిలభారత సర్వీసు అధికారులంటే పదవుల్లో ఉన్నవారు చాలా గౌరవం ఇచ్చేవారు. అధికారులు కూడా ప్రజలకు సేవ చేయాలన్న తలంపుతో వచ్చిన వారే ఎక్కువగా ఉండేవారు. కాని రాను, రాను నేతల్లో, అధికారుల్లోనూ మార్పు వచ్చింది. జనాన్ని నేతలు కరప్ట్ చేస్తున్నారా? లేక జనమే నేతలు కరప్ట్ అయ్యేలా చేస్తున్నారా? అంటే సమాధానం వెతుక్కోవాల్సిన పరిస్థితి. దురదృష్టవశాత్తు అధికారులతోపాటు న్యాయ వ్యవస్థలోనూ సమాజంలోని అన్ని అవలక్షణాలు వచ్చి చేరుతూందన్న బాధ చాలామందిలో ఉంది. అది వేరే విషయం. ఒకప్పుడు ముఖ్యమంత్రులుగా ఉన్నవారు నిబంధనల ప్రకారమే నిర్ణయాలు చేయాలని చెప్పేవారు. కానీ ఆ తర్వాత కాలంలో ప్రజల ఆకాంక్షలలో మార్పులు రావడం వల్ల ,వారిలో స్వార్థచింతన పెరగడం వల్ల నిబంధనలు ఎలా ఉన్నాయన్నది ముఖ్యంకాదు.. అవసరమైతే వాటిని మార్చండి.. మేము చెప్పే పనులు చేయండి అని ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఏర్పడింది. దాంతో అధికారుల్లోనూ మార్పులు వచ్చాయి. పలువురు అధికారులు తమ సంగతేమిటి? అనే ఆలోచనకు వస్తున్నారు. ఉమ్మడి ఏపీలో కొందరు ముఖ్యమంత్రుల అనుభవాలను పరిశీలిస్తే ఆసక్తికరమైన అంశాలు కనిపిస్తాయి.
ఒకప్పుడు ముఖ్యమంత్రుల వద్ద పనిచేసే సీనియర్ అధికారుల సంఖ్య పరిమితంగా ఉండేది. కానీ రాను, రాను సీఎం ఆఫీసులోనే అధికారం కేంద్రీకృతమవుతోంది. దాంతో తమకు కావల్సిన అధికారులనే వీరు నియమించుకుంటున్నారు. ఎస్‌వీ ప్రసాద్ వంటి అధికారులు కొద్ది మంది మాత్రం పార్టీ, ముఖ్యమంత్రి ఎవరన్న దానితో సంబంధం లేకుండా పలువురు సీఎంల వద్ద కీలకమైన బాధ్యతలలో ఉండేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి మారితే ఆయన పేషీలోని అధికారులు, సీఎస్ పోస్టులో ఉన్నవారు సైతం తిరిగి పోస్టు కోసం ఇబ్బంది పడవలసి వస్తోంది. ఆ విషయంలో రేవంత్ ప్రభుత్వం కొంత బెటర్ అని చెప్పాలి. కేసీఆర్ ప్రభుత్వంలో ఉన్న సీఎస్ శాంతికుమారినే కొనసాగించారు.

## ఎల్ఆర్ఎస్ పేరుతో 50కోట్ల దోపిడీకి కాంగ్రెస్ ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

మార్చుతున్నారు?. కాంగ్రెస్ పార్టీ బర్త్, డెత్ రెగ్యులరైజేషన్ స్కీంలను కూడా ప్రవేశపెడతారేమో అంటూ ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో కేంద్ర బడ్జెట్‌పై ద?మ్ముంటే బహిరంగ చర్చకు రండి. మీకు చేతనైతే బీసీ రిజర్వేషన్లపై టెన్ జనపథ్ ఎదుట ధర్నా చేయండి. కాంగ్రెస్ నమ్మక ద్రోహానికి, బీజేపీ పోరాటాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు ఇవి. ఈ ఎన్నికల్లో కచ్చితంగా బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇదిలా ఉండగా.. ఈ నెల 27న మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలతోపాటు వరంగల్- ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

ఆరోపించారు. రేవంత్ ఇచ్చిన ఏ ఒక్క హామీని ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని.. మిగిలిన యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందని మండిపడ్డారు. ప్రతి దళిత కుటుంబానికి రూ 12లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దివాళా తీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐదు డీఏలపై రేవంత్ ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు.

**డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి..**

రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పోయి రేవంత్ వచ్చిన కూడా ప్రజల బతుకులు మారడం లేదని చెప్పారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట అభివృద్ధి వేగంగా జరుగుతోందని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అవినీతికి పెద్దపీట వేశారని ఆరోపించారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో మంచి పాలన జరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో మంచి పాలన రావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత అన్ని వర్గాల సమస్యలపై ఉద్యమిస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## సంధి ముగిసింది.. చర్యలు తీసుకోవడమే ఆలస్యం



**హైదరాబాద్ :** ప్రతిపక్షంతో కుమ్మక్కై ప్రభుత్వ సమాచారాన్ని లీక్ చేస్తున్నారంటూ ప్రభుత్వంలోని పలు శాఖల్లో విధులు నిర్వహిస్తున్న కీలక అధికారులపై కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని రాజకీయపరిణామాలపై మధుయాష్కీ మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సోమేష్ కుమార్ బాగోతం ఇంకా బయటపడాలి. సోమేష్ కుమార్ అండతోనే జీఎస్టీ కుంభకోణం జరిగింది. దోచిపెట్టిన ,దాచి పెట్టిన అధికారుల పై విచారణ జరగాలి. అభయ్ కుమార్ లాంటి వారి పై చర్యలు అవసరం. విచారణలో వేగం లేనందునే కాంప్రమైజ్ అయ్యారనే ఆరోపణలు వస్తున్నాయి. విచారణ చేయాల్సిన అధికారులే దోషులు కావడంతో విచారణ ముందుకు సాగడం లేదు. సింగరేణిలో కవిత కు అన్ని రకాలుగా సహకరించిన అధికారి ..మా ప్రభుత్వం లో ఉన్నత స్థానంలో ఉన్నారు. సంధి కాలం ముగిసింది.. చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వారిని పక్కన పెట్టాలి. ప్రతిపక్ష పార్టీతో కుమ్మక్కై ప్రభుత్వ సమాచారం లీక్ చేస్తున్నారు'అని మండిపడ్డారు.

## జగన్ వస్తే గౌరవించుకోవద్దా? మీరంతా చంద్రబాబు వద్దకు క్యూ కట్టలేదా?: జగదీశ్ రెడ్డి

**చంద్రబాబు, రేవంత్, కాంగ్రెస్, బీజేపీల వల్ల తెలంగాణకు ద్రోహం జరిగిందన్న జగదీశ్ రెడ్డి**


**ఏపీ దోపిడీతో తెలంగాణలో నీటికి కటకట ఏర్పడే పరిస్థితి నెలకొందని మండిపాటు**

**కేసీఆర్ ను విమర్శించేందుకు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సిగ్గుండాలని వ్యాఖ్య**

తెలంగాణకు జరిగిన ద్రోహానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలు బాధ్యులని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి అన్నారు. నీటి వాటాల విషయంలో రేవంత్ ప్రభుత్వానికి కనీస సోయి కూడా లేదని మండిపడ్డారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో వాటాకు మించిన నీళ్లను ఏపీ తీసుకెళుతోందని చెప్పారు. సాగర్ ఎడమ కాలువ కింద సాగు, తాగునీటికి ఇబ్బంది పడే పరిస్థితి తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ దోపిడీతో తెలంగాణలో నీటికి కటకట ఏర్పడే పరిస్థితి నెలకొందని అన్నారు. కృష్ణా నీళ్ల దోపిడీ జరుగుతోందని, అడ్డుకోవాలని హరీశ్ రావు సలహా ఇస్తే... కాంగ్రెస్ నేతలు ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలపై మాట్లాడటం మానేసి... కేంద్ర ప్రభుత్వాన్ని, చంద్రబాబును ప్రశ్నించాలని సూచించారు. మన హక్కుగా ఉన్న 123 టీఎంసీల నీటి గురించి మాట్లాడాలని చెప్పారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ తెలంగాణకు వస్తే గౌరవించుకోవద్దా? అని ప్రశ్నించారు. మీరంతా చంద్రబాబు వద్దకు క్యూ కట్టలేదా? అని అడిగారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో సాగు, తాగు నీటికి ఎప్పుడూ ఇబ్బంది రాలేదని జగదీశ్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టుల విషయంలో చంద్రబాబు, జగన్ ఒకే వైఖరితో ఉన్నారని చెప్పారు. తెలంగాణలో కేసీఆర్ ప్రాజెక్టులు కడుతుంటే కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారని దుయ్యబట్టారు. పోతిరెడ్డిపాడును వ్యతిరేకించిన బీఆర్ఎస్ పార్టీ ఆనాడు రాజశేఖరరెడ్డి కేబినెట్ నుంచి బయటకు వచ్చిందని చెప్పారు. సర్పంచ్ కి కూడా సమాధానం చెప్పలేని స్థాయి కాంగ్రెస్ నేతలదని... వీళ్లా కేసీఆర్ గురించి మాట్లాడేది అని మండిపడ్డారు. కేసీఆర్ ను విమర్శించేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సిగ్గుండాలని అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉండి రాష్ట్రానికి రావాల్సిన నీళ్లు సాధించడం చేతకాదా? అని ప్రశ్నించారు.

## సచివాలయ నిర్మాణ ఖర్చు రూ. 1500 కోట్లు


-మొదటిపేజీ తరువాయి



తెలుస్తోంది. ఇప్పటికే ఐటీ విభాగంపై విజిలెన్స్ ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఆ నివేదికలో సెక్రటేరియట్‌లో మొత్తం కంప్యూటర్స్, ఫోన్స్, హార్డ్‌వేర్, టీవీలు, ఎలక్ట్రానిక్స్ సహా కలిపి రూ. 320కోట్లకు పైగా ఖర్చు దాటిందని విజిలెన్స్ పేర్కొంది. కనీస నిబంధనలు పాటించకుండా ఐటీ విభాగానికి చెందిన పరికరాలను కొనుగోలు చేసినట్లు తేల్చింది. బిల్లులు మంజూరు చేయకుండానే నిధులను విడుదల చేసినట్లు గుర్తించింది. రూ. 320 కోట్లకు పైగా నిధుల విడుదలకు ఎలాంటి ఆధారాలు లేవని తేల్చేసింది. ఇప్పటివరకు ప్రభుత్వం సెక్రటేరియట్ వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్ ఇవ్వలేదు. దాదాపుగా ఇప్పటివరకు రూ. 500 కోట్ల నుంచి రూ.600 కోట్ల వరకు ప్రభుత్వం సదరు సంస్థకు నిధులను విడుదల చేసింది. మొత్తం అంచనా రూ. 1500 కోట్ల వరకు ఉంటుందని విజిలెన్స్ తాత్కాలిక రిపోర్టులో పేర్కొంది.

# నేటి తరానికి ఆదర్శం కొండా వెంకటప్పయ్య వ్యక్తిత్వం

ఆయన విలువలతో కూడిన నిబద్ద త కలిగిన రాజకీయ నాయకుడు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ముకొన్న దయా హృదయుడు. స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమానికి ఆద్యుడు, దేశభక్త బిరుదాంకి తుడు. ఆయనే నిస్వార్థానికి నిలు వెత్తు రూపం కొండా వెంకటప్పయ్య. దృఢ సంకల్పం, నిర్మలమైన ప్రవర్తన, అసమాన ధైర్యం, నిశ్చల మైన దీక్షా దక్షత, అరమరకలేని అమాయకత్వం, నిరాడంబర వ్యక్తిత్వం కలగలిపినదే కొండా వెంకటప్పయ్య జీవితం. శ్రోత్రియ కుటుంబంలో జన్మించినా, సనాతన సాంప్రదాయాల పరిధిని అతిక్రమిం చిన భిన్న మనస్తత్వం ఆయనది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం నెరపిన నాయక త్వం ఆయనది. కృష్ణా పత్రికను స్థాపించి తెల్లదొరలపై అక్షర అస్త్ర శస్త్రాలను సంధించిన అక్షర యో ధుడు. గాంధీకే దేశ రాజకీయాల లోకి రాక ముందే ఆంగ్లేయులకు వ్యతిరేకంగా న్యాయవాద వృత్తిని విడనాడి న త్యాగధనుడు. స్వాతంత్ర్యం వచ్చిన నాలుగు నెలలలో, 1947 డిసెంబరులో కొండా వెంకటప్ప య్య ...స్వాతం త్ర్యం తరువాత పెచ్చుపెరిగిన అవినీతి గురించి మహాత్మా గాంధీకి వ్రాసిన లేఖను బట్టి ఆయన తపన అర్థం అవుతుంది. "మనం మన స్ఫూర్తిగా కోరుకొన్న స్వరాజ్యం అనే ఒకే ఒక లక్ష్యం ప్రజలను మీ వెంట నడిపించింది. ఇప్పుడు ఆ గమ్యం చేరుకోగానే ఈ స్వాతంత్ర్య యోధులలో నీతి నియమాలు అంతరించి పోయాయి. రోజురోజు కూ పరిస్థితి దిగజారి పోతోంది. ప్రజలు కాంగ్రెసును దూషిస్తున్నారు. బ్రిటిషు రాజ్యమే మేలంటున్నారు. ఇప్పుడు స్వతంత్ర దేశంలో కాంగ్రెసు అవినీతికి ఆలవాలమై పోతున్నది. వారిని అదుపు చేయాల్సిన పోలీసు వ్యవస్థ కాంగ్రెసువారి కట్టడి లో ఉండి పోయింది. పైసా ఆదాయం లేని వారు ఇప్పుడు మహా రాజుల లాగా పెద్దపెద్ద కార్లలో తిరుగు తున్నారు. కాంగ్రెసు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తరచూ జోక్యం చేసుకోవడం వలన జిల్లా కలెక్టరులూ, రెవిన్యూ అధికారులూ తమ విధులను సక్రమంగా నిర్వర్తిం చ లేక పోతున్నారు. ఈ పైరవీ కారుల ప్రభావం దుష్ప్రచారం, భయంతో నిజాయితీగల వారు తమ పదవులలో ఉండే పరిస్థితి లేదు." విదేశీ పాలకుల దాస్య శృంఖలాల నుండి విముక్తి కలిగి, స్వతంత్ర భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న అనంతరం కేవలం , నాలుగు మాసాలకే 1947 డిసెం బర్‌లో కాంగ్రెస్ నేతల స్వార్థ చింతన గురించి గాంధీజీకి రాసిన లేఖలోని వ్యథా భరిత హృదయంలో నుండి వచ్చిన బాధతో నిండిన వాక్యాలివి. దీన్ని బట్టి ఆయన నీతి నిజాయితీ, నిబద్ధత, నిస్వార్థ భావన గురించి స్పష్టం అవుతుంది. కొండా వెంకటప్పయ్య (ఫిబ్రవరి 22, 1866 – ఆగష్టు 15, 1949) 1866, ఫిబ్రవరి 22 న పాత గుంటూరులో జన్మించాడు. ప్రాథమిక విద్య గుంటూరు మిషన్ స్కూలులో, ఉన్నత విద్య మద్రాసు క్రైస్తవ కళాశాలలో పూర్తిచేసి తరువాత బి.ఎల్. పట్టా పొంది, బందరులో న్యాయ వాద వృత్తిని చేపట్టాడు.



ఇరవయ్యో శతాబ్ది ఆరంభంలో, జాతిని చైతన్య వంతం చేయడానికి వెంకటప్పయ్య 1902లో వాసు నారాయణరావుతో కలసి కృష్ణా పత్రిక ప్రచురణను ప్రారంభించాడు. 1905 వరకు ఆయనే ఆ పత్రికను నడిపి, గుంటూరులో స్థిరపడగానే దాని సంపాదకత్వ బాధ్యతలను ముట్నూరు కృష్ణారావుకు అప్పగిం చాడు. న్యాయవాద వృత్తిలో వెంక టప్పయ్య ధనార్జన గురించి ఆయ న పట్టించుకోనే లేదు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ము కొన్నాడు. 1912 మే నెలలో కృష్ణా గుంటూరు జిల్లా రాజకీయ మహా సభ నిడద వోలులో జరిగింది. ఆ సభలోనే కొండా వెంకటప్పయ్య సలహాపై ఉన్నవ లక్ష్మీనారాయణ మొదలగు యువకులు 11 తెలుగు జిల్లాలతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలనే విషయంలో మంతనా లు జరిపారు. 1913లో అదే స్థాయి లో మహాసభ బాపట్లలో జరిగింది. కొండా వెంకటప్పయ్య సలహా మేరకు మొదటి ఆంధ్ర మహాసభ (ఆంధ్ర) బి.ఎస్.శర్మ అధ్యక్షతన జరిగింది. దేశవ్యాప్త ప్రచారం కోసం ఏర్పడిన బృందంలో కొండా వెంకట ప్పయ్యదే ప్రధాన పాత్ర. నెల్లూరులో జరిగిన ఆంధ్ర మహాసభకు ఆయనే అధ్యక్షుడిగా ఉండి ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి నిర్దిష్ట కార్యక్రమం రూపొందించాడు. 1917లో రాజ్యాంగ సంస్కరణల విషయమై పరిశీలనలు జరపడానికి మాంటేగ్ – చమ్స్?ఫర్డ్ ప్రతినిధి వర్గాన్ని ప్రభుత్వం నియమించింది. సదరు ప్రతినిధి వర్గం మద్రాసుకు వచ్చిన. సందర్భంలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల విభజన అవసరాన్ని. నొక్కి చెప్పిన ఆంధ్ర ప్రతినిధులలో కొండా వెంకటప్పయ్య ముఖ్యుడు. 1918లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఏర్పడింది. రాష్ట్ర సాధనలో ఇది తొలివిజయం కాగా, రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి తొలి కార్య దర్శి వెంకటప్పయ్యే. ఆ రోజుల్లో కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లా లు కలసిన నియోజక వర్గం నుంచి పోటీ చేసి కొండా వెంకటప్పయ్య మద్రాసు కౌన్సిలుకు ఎన్నిక య్యాడు. సహాయ నిరాకరణో ద్యమం కొనసాగించడానికి వీలుగా కాంగ్రెసు పార్టీ తన సభ్యుల రాజీనామా కోరగానే కొండా శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేశాడు. తర్వాత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడై భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడయ్యాడు. 1921 మార్చి 31, ఏప్రిల్ 1 తేదీలలో అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు బెజవాడలో జరిగగా, మహాత్ముని ఆంధ్ర పర్యటన వెంకటప్పయ్య ఆధ్వర్యంలోనే జరిగింది. వేలాది రూపాయల విరాళాలుగా స్వీకరించి స్వరాజ్య నిధికి సమర్పించాడు. పెదనంది పాడు పన్నుల నిరాకరణోద్యంలో పాల్గొన్నందుకు ఆయన మొదటి సారి జైలు శిక్ష అనుభవించాడు.

1923లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన దేశబంధు చిత్తరంజన్ దాస్ రాజీనామా వల్ల వెంకటప్ప య్యను అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. దుగ్గి రాల గోపాలకృష్ణయ్య అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి అయ్యా డు. గాంధీజీ తలపెట్టిన ప్రతి ఉద్యమానికి ఆంధ్రలో కొండా వెంక టప్పయ్యే ఆ రోజుల్లో నాయకత్వం వహించేవాడు. ఆంధ్ర ఖద్దరుకు యావద్దేశ ప్రచారం లభించడానికి కొండా వెంకటప్పయ్య కృషి ప్రధాన మైనది. 1933లో మహాత్ముడు ఆంధ్రలో హరిజన యాత్ర చేపట్టి, అనేక గ్రామాలలో హరిజనుల దేవాలయ ప్రవేశం చేయించాడు. భార్య మృత్యు ఒడిలో ఉన్నప్పటికీ కొండా వెంకటప్పయ్య హరిజన సేవలో నిమగ్నుడై తిరుగుతున్నాడని మహాత్మాగాంధీచేత కొనియాడ బడినాడు. 1929లో సైమన్ కమిషన్ రాక సందర్భంలో, 1930లో ఉప్పు సత్యాగ్రహంలో, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు కొండా వెంకట ప్పయ్య జైలు శిక్షలు అనుభవిం చాడు. 1937లో జరిగిన ఎన్నికల్లో అతను మద్రాసు శాసన సభకు ఎన్నికయ్యాడు. భాషా ప్రాతిపదికన మద్రాసు రాష్ట్రాన్ని ఆంధ్ర, తమిళ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలుగా విభజిం చాలని కొండా వెంకటప్పయ్య శాసన సభలో ప్రవేశ పెట్టిన తీర్మా నం ఏకగ్రీవంగా నెగ్గింది. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో 1920 నుండి 1949లో మరణించే వరకు ఆంధ్ర దేశమే తానుగా వ్యవహరించి ఆంధ్రుల అభిమానానికి పాత్రుడైన గొప్ప వ్యక్తి వెంకటప్పయ్య. ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచార సభకు కూడా అధ్యక్షుడిగా పని చేశాడు. అఖిల భారత చరఖా సంఘానికి జీవిత కాలం సభ్యుడిగా ఉన్నాడు. గ్రంథాలయోద్యమానికి తోడ్పడ్డాడు. దేశ, రాష్ట్ర రాజకీయాలలో, కాంగ్రెస్ పార్టీ లో తమకంటూ ప్రత్యేక స్థానం ఉన్న కొండా, స్వార్థ రాజకీయ నాయకుల మూలంగా తన ప్రతిభకు, త్యాగానికి సముచిత స్థానం పొందలేక పోయాడు. కొండా వెంకటప్పయ్య 1949 ఆగష్టు 15 న దేశ స్వాతంత్ర్య దినాన లోకాన్ని ఈ వదిలి వెళ్లాడు. ఆయన వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శం కావాలి.

# విశ్వవిద్యాలయాల వ్యవస్థాపకుడు

దేశంలో విద్య అభివృద్ధికి తొలి బాట వేసిన విద్యాధికుడు అబుల్ కలాం ఆజాదే. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపు కుంటారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ (నవంబర్ 11, 1888 ం ఫిబ్రవరి 22, 1958) స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి. ఆయన అసలుపేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కా నగరంలో జన్మించారు. ఆయన వంశస్తులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్ లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు/ మౌలానాల వంశం నుండి వచ్చారు. ఆయన తల్లి అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాలు గల ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారత దేశం నుండి మక్కా వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు. 1890 లో అయన తమ కుటుంబంతో కలకత్తా వచ్చారు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించారు. ఆయన విద్య ఇంట్లో సాగింది. మొదట తండ్రి, పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారు. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం నేర్చుకున్నారు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నారు. ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందారు. ఆయన దివ్య ఖురాన్ పై భాష్యం రాశారు. స్వయంగా కవి సాహితీవేత్త అయిన ఆయన 'ఇండియా విన్స్ ఫ్రీడమ్'ను రాశారు. విదేశాల నుంచి తిరిగి వచ్చాక ఆజాద్, బెంగాల్‌కు చెందిన అరవింద ఘోష్, శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసుకున్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టారు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్ లకు పరిమితం అయిన విషయం ఆజాద్ కు తెలిసి రెండు సంవత్సరాలలో, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బాంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటు చేసారు. ఆసమయంలో విప్లవవాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించ సాగారు. ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశం యొక్క స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తున్నాదని భావించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నించారు. 1912 లో మౌలానా అబుల్



కలాం ఆజాద్ ఉర్దూలో ' అల్ హిలాల్' వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారు. ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ –ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించారు. మౌలానా ఆజాద్, గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930 లో అరెస్టు అయినారు. ఆయనను ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగడ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికై, 1946 వరకు ఆ పదవిలో ఉన్నారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాల పాటు జైలుశిక్ష అనుభవించారు. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డు ఇచ్చింది. అంతేకాదు ఆయన పేరిట పలు విద్యాసంస్థలు కూడా నెలకొల్ప బడ్డాయి. అబుల్ కలాం మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీలోని ప్రసిద్ధ జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం సహా భారతదేశం అంతటా వివిధ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలు స్థాపించబడ్డాయి. ఆయన సేవలకు గుర్తుగా 2008లో భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును "జాతీయ విద్యా దినోత్సవం"గా నిర్ణయించింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన దేశంలో విద్యావ్యవస్థ పటిష్టతకు, విద్యా వ్యవస్థను మెరుగు పరిచేందుకు అంకిత భావంతో పనిచేశా రు. చిన్నపిల్లల్లో ప్రాథమిక విద్యను ప్రోత్సహించడానికి పిల్లలను పాఠశాలల్లో చేర్పించడాన్ని ప్రోత్సహించారు. పాఠశాలలు, కళాశాలల నిర్మాణానికి జాతీయ కార్యక్రమాన్ని ప్రణాళికను రూపొందించారు. 14 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించే ఆలోచనను ఆయనే ముందుకు తెచ్చారు. అలాగే "ప్రతి ఒక్కరూ ప్రాథమిక విద్యను పొందడం వ్యక్తి జన్మహక్కుగా పరిగణించాలి. లేదంటే పౌరులుగా తమ విధులను పూర్తిగా నిర్వర్తించలేరు" అని అబుల్ కలామ్ ప్రాథమిక విద్య గురించి వివరించారు. అంతే కాదు, ఆడపిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో అనేక పథకాలను తీసుకొచ్చారు. ఆయన మార్గదర్శకత్వం మరియు నాయకత్వంలో విశ్వవిద్యాలయ గ్రాంట్ కమిషన్ (యుజిసి)ని విద్యా మంత్రిత్వ శాఖ 1953లో స్థాపించింది. అలాగే 1951లో అబుల్ నాయకత్వంలో మొదటి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్థాపించ బడింది. ఆయన ఒక దూరదృష్టిగల వ్యక్తి, భవిష్యత్ సాంకేతిక నిపుణులను రూపొందించడంలో ఐఐటిల సామర్థ్యాన్ని నమ్ముతారు. "ఈ ఇన్స్టిట్యూట్ స్థాపన దేశంలో ఉన్నత సాంకేతిక విద్య మరియు పరిశోధనల పురోగతిలో ఒక మైలురాయిగా మారుతుంది అనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు" అని మౌలానా ఆజాద్ పేర్కొన్నారు. గాంధీజీ ఆయనను "భారత ప్లాటో" అని, గాంధీ , నెహ్రూ ఆయనను మౌలానా, మీర్-ఎ-కారవాన్ అని పిలిచేవాడు. 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది.

## మక్కాకు ఇండిగో తొలివిమాన సర్వీస్ ప్రారంభం..




**శంషాబాద్,ఫిబ్రవరి 21** శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి మక్కాకు ఇండిగో ఎయిర్‌లైన్స్ నూతన సర్వీస్‌లను శుక్రవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపర్చడం కోసం విమాన సర్వీస్‌లు ఉపయోగపడుతాయని వివరించారు. వారంలో సోమ,గురు, శనివారాల్లో విమాన సర్వీసులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రెండు దేశాల మధ్య 5 గంటల 47 నిమిషాలు సమయం పడుతుందని తెలిపారు.అనంతరం ఎయిర్‌పోర్టు సీఈవో ప్రదీప్ పణికర్ మాట్లాడుతూ... మక్క మదీనాకు హైదరాబాద్ నుంచి ఇండిగో తొలివిమాన సర్వీస్‌ను అందించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రపంచంలోని అత్యంత ప్రముఖమైన ఆధ్యాత్మిక నగరాలలో ఒకటైన మదీనా నగరానికి అనుసంధానించే ప్రత్యేక ప్రయాణ అనుభవాన్ని ప్రయాణికులకు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎయిర్‌లైన్స్ అధికారులు పాల్గొన్నారు.

## నేడు రాజేంద్రనగర్,మైలార్ దేవుపల్లిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం..



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 21**రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు.ఉప్పర్ పల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ, ఎర్రబోడ,చైతన్య విలాస్ కాలనీ పరిసర ప్రాంతాలలో శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు, బుద్వేల్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని బుద్వేల్, జనచైతన్య,గ్రీన్ సిటీ,సాయి కృష్ణకాలనీ,గోల్డెన్ హైట్స్ కాలనీ ప్రాంతాలలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల వరకు,ఎన్ ఐఆర్ డి విద్యుత్ ఫీడర్ పరిధిలోని ఎన్ఐఆర్డీ,మాణిక్యమ్మ కాలనీ,బుద్వేల్, రాజేంద్రనగర్ కమాన్,బాసిద్ బాబానగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఒకటిన్నర వరకు చింతల్ మెట్,బషీద్ బాబానగర్, అక్బర్ హిల్,డైరీ ఫారం,గాంధీనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గాంధీనగర్, రాజేంద్రనగర్ ఎక్స్ రోడ్,హిమాయత్ సాగర్ రోడ్డు, ఫోర్ట్ వ్యూకాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు పోర్ట్ వ్యూకాలనీ, హ్యాపీ హెూమ్స్ కాలనీ,అశోక్ విహార్ కాలనీ,బర్మా రెడ్డికి కమాన్,పరమారెడ్డి హిల్స్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు.

**మైలార్ దేవ్ పల్లిలో...**

మైలార్ దేవ్ పల్లి సెక్షన్ పరిధిలోని పరిధిలోని అబ్దుల్లాకాలనీ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సుభాన్ కాలనీ ఫేస్ – 1,2,మిలాన్ కాలనీ,రెహమత్ కాలనీపార్ట్,దస్తగిరి నగర్,ఆశమాబాద్,రాజీవ్ గాంధీ నగర్, పటేల్ నగర్,రెహమత్ కాలనీ,అబ్దుల్లా కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న ట్లు శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**శివరాంపల్లిలో...**

శివరాంపల్లి విద్యుత్ పీటర్ పరిధిలో గల ప్రాంతాలైన శివరాంపల్లి,నేషనల్ పోలీస్ అకాడమీకాలనీ,వికర్ సెక్షన్ కాలనీ,మణికంఠకాలనీ,రేడ్డి కాలనీ ప్రాంతాలలో శనివారం ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, భరత్ ఫీడర్ పరిధిలోని శ్రీదేవికాలనీ,వీకర్ సెక్షన్ కాలనీ,ఖాద్రి హిల్స్,చింతల్ మెట్ పీటర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి 1:30 వరకు వాదేయి సులేమాన్ నగర్,అక్బర్ హిల్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## మ్యానిఫెస్టోను అమలు చేసి మాట నిలబెట్టుకోండి

**హైదరాబాద్ :** ఉన్నతమైన డీఎస్పీ పోలీసు ఉద్యోగాన్ని స్వచ్ఛందంగా వదులుకొని ప్రజా సేవకు అంకితం అవ్వాలని ఉద్దేశంతో కరీంనగర్, మెదక్,నిజామాబాద్,అదిలాబాద్ పట్టభద్రుల ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా నిలబడిన తనను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది అని మదనం గంగాధర్ ఆరోపించారు. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన మేనిఫెస్టోను అమలు చేస్తానన్న షరత్తును ఒప్పుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాల్సిందిగా కోరిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు తనను పట్టించుకోవడం లేదు అని వాపోయారు. ఈ మేరకు కార్యక్రమంలో పోకల కిరణ్ కుమార్ మాదిగ, దయానంద్ పాల్గొని మాట్లాడారు.తన చిన్నతనం నుండి మధనం గంగాధర్ అత్యంత పేదరికంలో మగ్గి కష్టపడి పోలీస్ శాఖలో డీఎస్పీ స్థాయికి ఎదిగారు అని అన్నారు. పోలీస్ శాఖలో ఒక మచ్చ లేకుండా తన విధులను నిర్వర్తించి పోలీస్ శాఖ కి వన్నెతెచ్చిన వారు ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాలయితే ప్రజలకు దగ్గరుంటానని ఒక ఆలోచనతో ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధపడ్డారన్నారు. అలాంటి గొప్ప మనిషి అయిన మదనం గంగాధర్ ను కాంగ్రెస్ పార్టీ వారి మేనిఫెస్టోను అమలు చేస్తానని హామీ ఇచ్చి తీరా వారు ఎన్నికల నుండి తన నామినేషన్ను ఉపసంహరించుకున్నాక పట్టించుకోకపోవడం దారుణమైన విషయమనే అన్నారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ మదనం గంగాధర్ రూపొందించిన మేనిఫెస్టో అమలుపై స్పష్టమైన హామీ ఇచ్చి ప్రకటన చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తదుపరి తమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

# బిజెపి ఎమ్మెల్సీల గెలుపుతోనే సమస్యల పరిష్కారం





## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి

**బెల్లంపల్లి,ఫిబ్రవరి 21 (సూర్యరేఖ)** రానున్న శాసన మండలి ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిస్తేనే నిరుద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని,శాసన మండలిలో ప్రజల గొంతుక బలంగా వినిపించడానికి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు.ఈ నెల 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి,మల్క కొమరయ్యను శాసన మండలికి పంపాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాగజ్ నగర్ పట్టణంలో ఓటర్ల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ... గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాల్క కొమరయ్య బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని అన్నారు. శాసన మండలిలో ప్రజల గొంతుక వినిపించాలంటే వీరిని గెలిపించాలని కోరారు. డిగ్రీలు పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న గ్రాడ్యుయేట్ ల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలని కోరారు.దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు.పట్టణ అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి అభ్యర్తించడం జరిగింది. ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను కలిసి బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి వీరభద్ర చారి,దెబ్బట్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, మంచిర్యాల జిల్లా కార్యదర్శి గోవర్ధన్, పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,ఫిబ్రవరి 21( సూర్యరేఖ)**జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని జలమండలి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.నియోజకవర్గంలో పరిష్కారించవలసిన డ్రైనేజీ వ్యవస్థ, వాటర్ వర్క్ పలు సమస్యలపై చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల కొరకై నిధుల మంజూరిపై చర్చించడం చర్చించారు.ఈ సందర్భంగా ఎండి అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు కేటాయించి త్వరలోనే పనులు చేపడతామని సమస్యలపై సమస్యలను త్వరలోనే తీరుస్తామని హామీ ఇచ్చారు.అవసరమైన చోట డ్రైనేజీ వ్యవస్థను మారుస్తామని,నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు,భైరీ నవీన్ గౌడ్,నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు..



**నిజాంపేట,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషోపాధ్యాయులు చంద్రకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులు మాతృభాష గొప్పతనాన్ని తెలిపే కవితలు పద్యాలు అంత్యాక్షరి పదవినోదం లాంటి కార్యక్రమాలతో అలరించారు.మాతృభాష గొప్పతనాన్ని అద్భుతంగా చాటిచెప్పిన పాఠశాల విద్యార్థులను ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు అర్జున్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మాతృ భాషలో నిష్ణాతులమవుతామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఈశ్వరయ్య ,సుకన్య ,నరేష్,కుమారస్వామి,షాదుల్ పాల్గొన్నారు.


## మాదిగ హక్కుల దండోరా.


**దండోరా రాష్ట్ర మహాసభలు**
**పోస్టర్ ఆవిష్కరణ.**



**బెల్లంపల్లి,ఫిబ్రవరి 21(సూర్యరేఖ(**మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలు పోస్టర్ ను పుల్యాల రవికుమార్ సిబిసిఐడి.డిఎస్ పి.ఆర్టిడిచే అవిష్కరరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాట్లాడుతూ...ఈ నెల ఫిబ్రవరి 27.28 తేదీల్లో హైదరాబాద్ నాగార్జునసాగర్ లో జరిగే కార్యక్రమానికి మాదిగలందరు హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చిలుక రాజనర్సు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ఆకునూరి రాజకుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి నవీన్, నియోజకవర్గ అధ్యక్షుడు గోగర్ల శేఖర్, నియోజకవర్గ చేరికల ఇంచార్జ్ అరేపెల్లి రమేష్,పట్టణ అధ్యక్షుడు ఎనగందుల శివాజీ,పట్టణ అధ్యక్షుడువేముల మల్లేష్, పట్టణ కోశాధికారి సుంకే ఐల్లయ్య,పట్టణ కార్యదర్శి కుష్ణపెల్లి నారాయణ, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు..





**రూ.1.95 కోట్లతో నాలాకు రిటర్నింగ్ వాల్ ఏర్పాటు..**
**రూ.1.55 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం..**
**కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,ఫిబ్రవరి 21(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీలోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లోని శేషసాయినగర్, మల్లిఖార్జుననగర్ కాలనీల గుండా నల్ల చెరువుకు వెళ్లె నాలాకు రిటర్నింగ్ వాల్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ఇక్కడి కాలనీలకు నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం రూ.1.95 కోట్ల నిధులను మంజూరు చేయించి శుక్రవారం రెండు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను రజితాపరమేశ్వర్ రెడ్డి అందచేశారు. డివిజన్ లోని శేషసాయినగర్,మల్లికార్జున్ నగర్ కాలనీలలో సీసీ రోడ్లలకు రూ.1.55 కోట్ల నిధులు మంజూరు చేయించి ఈ పత్రాలను రజితాపరమేశ్వర్ రెడ్డి మల్లికార్జున్ నగర్, శేషసాయినగర్ కాలనీవాసులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో నర్సయ్య, సత్తిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బీమా నాయక్,అంబటీ ప్రభాకర్, సురేష్,ఆనంద్, ప్రభు, సల్ల ప్రభాకర్ రెడ్డి,గాలయ్య, ఓబుల్ రెడ్డి,గోపి నాయక్, నాగేశ్వర్ రావు, దీపక్,శ్రీనివాస్, విజయ్ పాల్గొన్నారు.

## యాసంగి వరి కోతలపై జాగ్రత్తలు చేపట్టాలని రైతులకు అవగాహన..

**మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి**



**నిజాంపేట,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని రైతు వేదికలో యాసంగి వరి కోతలు వరి ధాన్యం కొనుగోలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి శుక్రవారం మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వరి కోత సమయంలో హార్వెస్టర్ లో ఉండే ఫ్యాన్ బెల్ట్ వేగం18-20 ఆర్పియం ఉంచడం ద్వారా తాలు గింజలు రాకుండా నివారించవచ్చు అన్నారు.ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని తేమ శాతం 17% కంటే తక్కువ ఉండాలని ఖచ్చితంగా జల్లెడ పట్టాలని రైతులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రమ్య,శ్రీలత,రైతులు, పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్,బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ ను స్నేహితులు పరామర్శ





### ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న పదవ తరగతి స్నేహితులు..

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 21** చెయ్యి ఫ్యాక్చర్ తో బాధపడుతున్న రాజేంద్రనగర్ వాస్తవ్యులు,మాజీ కౌన్సిలర్, బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యతిపతి శ్రీధర్ ను ఆయనతో పాటు చిన్ననాడు కలసి చదువుకున్న స్నేహితులు శుక్రవారం కలసి పరమార్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి స్నేహితులు తెలుసుకున్నారు. జాగ్రత్తలు తీసుకోవాలని వై.శ్రీధర్ కు స్నేహితులు పలు సూచనలు చేశారు.స్నేహితుడు త్వరగా కోలుకొని తిరిగి రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984 - 85 వ విద్యా సంవత్సరంలో వీళ్ళందరూ కలసి పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు చదువుకున్న రోజుల్లో చేసిన పనులను గుర్తు చేసుకుంటూ కడుపుబ్బా నవ్వుకున్నారు. శ్రీధర్ నివాసంలో కలుసుకున్న వారిలో బండ్లగూడకు చెందిన బి వేణుగోపాల్, ప్రిమావతిపేట్, భవానికాలనీకి చెందిన ఎం.శ్రీనివాస్ యాదవ్, బి.ఆంజనేయులు, బి.శంకుస్వామి, రాజేంద్రనగర్ కు చెందిన ఎం.నాగ భూషణం,ఎం. రాంబాబు యాదవ్, జి.చిమన్ లాల్,కె విజయ్ కుమార్,ఎ.భీమయ్యలు ఉన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సోనియా గాంధీ ఫేస్ -3 కాలనీ నూతన కార్యవర్గం





**ఉప్పల్,ఫిబ్రవరి 21 (సూర్యరేఖ)**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోనియా గాంధీ ఫేస్ - 3 నూతన కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. కాలనీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాలనీల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, నూతన అధ్యక్షులు నల్లోల కనకయ్య,కార్యదర్శి మాదాసు చంద్రం,కోశాధికారి చరక వెంకటేష్,ఉపాధ్యక్షులు ఆకుల సంతోష్, సంయుక్త కార్యదర్శి వి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో బీసీ గణనపై అవగాహన కార్యక్రమం

**పాల్గొన్న బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్**




**ఉప్పల్,ఫిబ్రవరి 21(సూర్యరేఖ)** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ చేపట్టినటువంటి కుల గణనపై అవగాహన కార్యక్రమం శుక్రవారం కామాక్షి పురం,వెంకటరెడ్డి నగర్, వాసవి నగర్ 8వ డివిజన్ రామంతపూర్ కాలనీలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ హాజరై ఇంటింటికి వెళ్లి కుల గణనపై ప్రజలను అడిగి వివరాలను తెలుసుకొని మాట్లాడారు.ప్రభుత్వం రెండోసారి ఈనెల 16వ తేదీ నుండి 26 తేదీ వరకు కొనసాగుతుందని వివరించారు. సర్వేలో పాల్గొనని వారు 040-21111111 టోల్ ఫ్రీ కి ఫోన్ చేస్తే మీ ఇంటికి వచ్చి మీ కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తారని వెల్లడించారు.ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ... కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ చేపట్టిన రేవంత్ రెడ్డి మాట ప్రకారం బీసీ కుల గణన 56.3% సర్వే జరిగిందన్నారు.బీసీలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్య క్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆంజనేయులు, దమ్మి గారి కనకయ్య ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ లీడర్స్ బిళ్ళకంటే యాదయ్య, శ్రీనివాస్ చారీ,కాలనీ అధ్యక్షులు మురళి ముదిరాజ్, రామారావు, చంద్రుడు, బాలయ్య, రాఘవేందర్,సీదులు,గడ్డం నర్సిమా,రాజు అన, సంపత్, గంగదీర్, శ్రీరాములు, సోమయ్య, శివ, భాను,చోట, కంకయ్య,ప్రకేష్,లక్ష్మి, పావని మహిళా కాంగ్రెస్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం పన్ను రూ. 8,66,604 లక్షలు

**మున్సిపల్ అధికారులకు చెల్లింపు..**
**టెస్కాబ్ వైస్ చేర్మెన్ డీసీసీబీ చేర్మెన్ కొత్త కుర్మా సత్తయ్య**



**తూర్కయంజాల్,ఫిబ్రవరి 21(సూర్యరేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని రైతు సేవ సహకార సంఘంకు చెందిన 10 ఆస్తులకు సంబంధించి మున్సిపల్ పన్ను రూ. 8,66,604 లక్షల చెక్కు రూపంలో మున్సిపాలిటీ అధికారులకు అందజేసింది.ఈ చెక్కును టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య,మున్సిపల్ అధికారులకు శుక్రవారం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి పౌరుడు సకాలంలో పన్ను చెల్లించాలని సూచించారు.పన్నుల ద్వారా దేశం,రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ సహకార సంఘం సెక్రటరీ వై.రాందాస్,మున్సిపాలిటీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పరవళ్ళు తొక్కిన పది వసంతాలు పదేళ్ల ప్రస్థానంలో ఎన్నో అద్భుతాలు

**10 ఏళ్ల చిరు ప్రయాణంలో 20 వెంచర్లు చేసిన గ్రేటర్ ఇన్ఫ్రా**
**కస్టమర్ల ఆదరణ,మార్కెటింగ్ మిత్రుల అండదండలతో అగ్రగామి సంస్థగా గ్రేటర్ ఇన్ఫ్రా..**
**అట్టడుగు స్థాయి నుంచి అగ్రగామి సంస్థగా ఎదిగిన గ్రేటర్ ఇన్ఫ్రా..**
**నమ్మకానికి,భద్రతకు,భరోసాకు చిరునామా గ్రేటర్ ఇన్ఫ్రా..**



**హైదరాబాద్,ఫిబ్రవరి 21 (సూర్యరేఖ)** "నమ్మకా"నికి పెట్టింది పేరు గ్రేటర్ ఇన్ఫ్రా..పెట్టిన పెట్టుబడికి "భద్రత'ను ఇస్తుంది గ్రేటర్ ఇన్ఫ్రా.. సంస్థలో ఇన్వెస్ట్ చేసిన ఇన్వెస్టర్లకు "భరోసా" నిస్తుంది గ్రేటర్ ఇన్ఫ్రా..నమ్మకం – భద్రత – భరోసా అనే మూడు పదాలతో ముందుకు సాగుతూ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఓ సంచలనం సృష్టించిన గ్రేటర్ ఇన్ఫ్రా సంస్థ పది వసంతాలను పూర్తిచేసుకుని 11 వ వసంతంలోకి అడుగు పెడుతున్నది.ఈ సందర్భంగా సంస్థ ఎదుగుదలకు సహకరించిన కస్టమర్లకు, పది సంవత్సరాల కాలంలో తమతో పాటు కలిసి పనిచేసిన మార్కెటింగ్ అసోసియేట్స్ కు,ఛానల్ పార్ట్నర్స్ కు,ఇన్వెస్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

**– పదేళ్లలో 20 వెంచర్లు..**

గ్రేటర్ ఇన్ఫ్రా ఆవిర్భవించి పదేళ్ల కాలమే అయినప్పటికీ అనతి కాలంలోనే గ్రేటర్ హైదరాబాదులో అగ్ర గ్రామ సంస్థగా ఎదిగి 20 వెంచర్లను పూర్తిచేసుకుని 21వ వెంచర్ ఇటీవలనే లాంచ్ చేసుకోవడం జరిగింది.2015 మార్చి 8 న ఆవిర్భవించిన గ్రేటర్ ఇన్ఫ్రా సయ్యద్ ఇమామ్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఇమామ్ మిత్రులు ఎం. నరసయ్య,సిహెచ్ వీరారెడ్డి,ల భాగస్వామ్యంతో పురుడు పోసుకుంది.యాదాద్రి సన్నిధిలో గ్రీన్ హిల్ ఫార్మ్స్ పేరుతో తన మొట్టమొదటి ప్రాజెక్టును ప్రారంభించింది.ఇక అక్కడి నుంచి తిరిగి వెనుకడుగు వేయకుండా ఇంతింతై వటుడింతైన సందంగా నగరం నలువైపుల తన ప్రాజెక్టులను విస్తరించింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ కు గుండెకాయ లాంటి వెస్ట్ ప్రాంతంలో గ్లోబల్ సిటీ పేరుతో ప్రారంభించిన రుద్రారం ముంబై హైవే వెంచర్ గ్రేటర్ ఇన్ఫ్రా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది..వెస్ట్ హైదరాబాదులో ఓ సంచలనానికి నాంది పలికిన గ్రేటర్ ఇన్ఫ్రా అతి తక్కువ సమయంలోనే తన వ్యాపారాన్ని విస్తరించింది.ఈస్ట్ హైదరాబాద్ వైపు రాంపల్లిలో ఫామ్ మేడోస్ పేరుతో హెచ్ఎండిఏ లేఔట్ ను చేసి అద్భుత విజయాలకు వేదిక అయింది..విజయ పరంపర కొనసాగిస్తున్న గ్రేటర్ ఇన్ఫ్రా సంస్థ వరంగల్ హైవేలో ఎస్వీ హైవే సిటీ ప్రారంభించి అనంతరం ట్రూ ఫైడ్,గ్లోబల్ సిటీ టు, త్రీ,ఫోర్ వెంచర్లను పూర్తిచేసుకుని గ్లోబల్ సిటీ ఏకు శ్రీకారం చుట్టింది. వీటితోపాటు కొంపెల్లి కౌంటి,1,2,3, రాంపల్లి కౌంటి,కీసర కౌంటి..ఆర్ఆర్ఆర్,హైవే సిటీ, గ్లోబల్ విలేజ్ వంటి ప్రతిష్టాత్మక వెంచర్లను కస్టమర్లకు అందించడం జరిగింది. మొత్తం ఈ పదేళ్ల కాలంలో 20 వెంచర్లు పూర్తిచేసి 21వ వెంచర్ గ్లోబల్ సిటీ సిక్స్ వెంచర్ రుద్రారంలో ప్రారంభించి కేవలం 45 రోజుల్లో 22 ఎకరాల మెగా వెంచర్ను పూర్తి చేయడం జరిగింది.ఇంత అద్భుత విజయం సాధించడానికి కస్టమర్ల ప్రోత్సాహం వారి అందిస్తున్న సహకారంతోపాటు గ్రేటర్ ఇన్ఫ్రాలో పనిచేసే ప్రతి మార్కెటింగ్ పర్సన్,ఛానల్ పార్ట్నర్స్,ఇన్వెస్టర్ల కృషి పట్టుదల మూలంగానే సాధ్యమైందని విశ్వసిస్తున్నాం..భావిస్తున్నాం.

**– అద్భుత విజయాల సృష్టికర్త సయ్యద్ ఇమామ్..**

ఇమామ్ అంటే ఒక వైబ్రేషన్..ఇమామ్ అంటే ఒక వెలుగు. ఇమామ్ అంటే ఒక అద్భుతం..ఇమామ్ అంటే ఒక సక్సెస్. ఇమామ్ అంటే ఒక దిక్సూచి.. ఇమామ్ అంటే స్ఫూర్తి.. హిమామ్ అంటే ఆదర్శం.. ఇమామ్ అంటే చేయూత. ఇమామ్ అంటే సేవ.. ఇమామ్ అంటే అండ. ఇమామ్ అంటే ఆప్యాయత.. ఇమామ్ అంటే భద్రత..ఇమామ్ అంటే భరోసా ఆయనే గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ వ్యవస్థాపక చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ ఇమామ్.ఒక మారుమూలకు గ్రామం నుంచి అతి సామాన్య కుటుంబ నేపథ్యంతో ఉపాధి అవకాశాలను వెతుక్కుంటూ హైదరాబాదు నగరంలో అడుగు పెట్టారు సయ్యద్ ఇమామ్,సయ్యద్ ఇమామ్ అనతి కాలంలోనే వందలాదిమంది ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగడం సంతోషకరం. డిప్లమో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్,ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డిగ్రీ పట్టాలను పొందిన ఇమామ్1996 నుంచి 2002 వరకు ఓ ప్రైవేట్ కంపెనీలో మేనేజర్ స్థాయి వరకు ఉద్యోగం చేసి అనంతరం హోటల్ వ్యాపార రంగంలోకి అడుగుపెట్టారు.ఆ తర్వాత 2005 నుంచి రియల్ ఎస్టేట్ అనే కొత్త వ్యాపారానికి శ్రీకారం చుట్టడానికి నాంది పలికారు.శ్రీ మిత్ర సంస్థలో కస్టమర్ గా ప్లాటు కొనుగోలు చేసి అనంతరం మార్కెటింగ్ అసోసియేట్ గా మారి తక్కువ సమయంలోనే రికార్డు సృష్టించారు.సయ్యద్ ఇమామ్ 2015 వరకు హైదరాబాద్ నగరంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలలో తన ప్రతిభతో ఉన్నత స్థాయికి ఎదిగి వందలాది కస్టమర్లను,మార్కెటింగ్ మిత్రులను తన మిత్ర బృందంలో చేర్చుకున్నారు.2015 కంపెనీ ప్రారంభం నాటి నుంచి నేటి వరకు ఇక ఇమామ్ విజయ యాత్ర కొనసాగుతూనే తాను పట్టిందల్లా బంగారం అవుతూ పదిమందికి ఉపాధి కల్పిస్తూ తాను ఉన్నత స్థాయికి చేరుకున్నాడు.

**– అభాగ్యులకు అండగా..**

సయ్యద్ ఇమామ్ తాను వచ్చిన నేపథ్యాన్ని మరవక ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తూ అభాగ్యులకు అండగా ఉంటున్నారు.స్వర్గీయ తన తండ్రి మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ పేరా విద్య.. వైద్యం తదితర అంశాలలో సేవలందిస్తూ తన సంపాదనలో కొంత భాగాన్ని కేటాయిస్తున్నారు. కరోనా సమయంలో తమ సంస్థలో పనిచేసే ఉద్యోగులకు అండగా ఉండటమే కాకుండా హైదరాబాద్,ఖమ్మం తదితర ప్రాంతాల లో సేవలందించారు.రంజాన్ మాసంలో రంజాన్ కిట్లను అందించడం,వరదల సమయంలో బాధితులకు అండగా ఉండటం,పేద విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు అందించడం,పేద బాలికల వివాహాలకు సాయం అందించడం వంటి సేవా కార్యక్రమాలను చేస్తూ సేవా రంగంలోనూ తనకంటూ ఓ పాత్రను సయ్యద్ ఇమామ్ పోషిస్తున్నారు.

**– గ్రేటర్ ఇన్ఫ్రా ను గ్రేట్ గా తీర్చిదిద్దడమే లక్ష్యం..**
**గ్రేటర్ ఇన్ఫ్రా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.నరసయ్య**

రియల్ ఎస్టేట్ రంగం అంటేనే భయపడే ప్రస్తుత సమయంలో గ్రేటర్ ఇన్ఫ్రాను గ్రేట్ గా తీర్చిదిద్ది సమస్యలు లేని,అప్రిషియేషన్ వచ్చే వెంచర్లను అందించడమే లక్ష్యంగా పనిచేస్తాం..గ్రేటర్ ఇన్ఫ్రా కంపెనీలో ప్లాటు కొనుగోలు చేస్తే నిర్భయంగా, ధైర్యంగా ఉండవచ్చుననే నమ్మకాన్ని కలిగించడమే తమ లక్ష్యం. వివాదాలు లేని,లీగల్ గా 100% కరెక్ట్ గా ఉన్న వెంచర్లను చేస్తూ మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటను వేసే విధంగా కస్టమర్లకు నమ్మకమైన ప్రాజెక్టును అందిస్తూ మీ ఆదర అభిమానాలను పొందే సంస్థగా తీర్చిదిద్దడమే తమ ముందున్న గురుతర బాధ్యతని తెలియజేస్తున్నాం.. మీరు ఇస్తున్న ఆధరాభిమానాలు ముందు ముందు కూడా ఇదేవిధంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాం.. 10 వసంతాల కాలం పాటు తమతోపాటు కలిసి పనిచేసిన మార్కెటింగ్ అసోసియేట్స్ అందరూ మునుముందు కూడా అడుగులో అడుగు వేసి మాతో ముందుకు సాగుతారని ఆశిస్తున్నాం..
సంస్థ ఎదుగుదలతో పాటు మీ ఆర్థిక అభివృద్ధికి గ్రేటర్ ఇన్ఫ్రాను వేదికగా సద్వినియోగం చేసుకుంటారని మనస్ఫూర్తిగా వేడుకుంటూ సెలవు..

## వీరబ్రహ్మేంద్రస్వామి టెంపుల్ పునర్నిర్మాణం ప్రారంభించాలి





### సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి ఫిబ్రవరి 21(సూర్యరేఖ)** బెల్లంపల్లి వీరబ్రహ్మేంద్ర స్వామి టెంపుల్ పునర్నిర్మాణం కోసం రూ 40 లక్షల ఫండ్ ఎన్నో ఏండ్లుగా విశ్వబ్రాహ్మణులు ఎదురుచూస్తున్నారు. ఇట్టి విషయాన్ని ముత్యాల మల్లయ్య,బండి రాము ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లారు.వారు వెంటనే స్పందించి హైదరాబాదులోని సెక్రటేరియట్ లో సంబంధిత అధికారిని కలిసి మంత్రి కొండ సురేఖ దేవాదాయ శాఖ మంత్రితో చరవాణి లో మాట్లాడారు.తొందర్లోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా విశ్వ బ్రహ్మ సంఘం నాయకులు మాట్లాడుతూ. ఎన్నో ఏండ్లుగా కానీ పని ఎమ్మెల్యే వెంటనే స్పందించి,గుడికి కోసం ఫండ్ తీసుకు రావడానికి చేసిన కృషికి ధన్యవాదాలు అని తెలిపారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో రోడ్డు ప్రమాదం ఒకరు మృతి





**నిజాంపేట,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** టాటా పికప్ ట్రాక్ వాహనం బోల్తా పడి ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా నిజాంపేట మండల శివారులో చిరుక వాగు వద్ద శుక్రవారం చోటుచేసుకుంది.ఈ మేరకు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...765 డీజి రోడ్డు పనులకు సంబంధించిన టాటా పికప్ ట్రక్ వాహనం సిద్దిపేట నుండి రామాయంపేటకు వెళ్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి అధిక లోడుతో ఉన్న ట్రక్ ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తాపడడం జరిగింది.ఈ ప్రమాదంలో బీహార్కు చెందిన కూలీ అమ్రేష్,(25) మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలైన 8 మంది బీహార్ కూలీలను 108 అంబులెన్స్లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఇట్టి విషయంపై విచారణ చేపడుతున్నట్లు ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, పేర్కొన్నారు.

## యాక్టింగ్ ప్రమోషన్లను భర్తీ చేయాలని సిఐటియు నాయకుల వినతి...



**మందమర్రి,ఫిబ్రవరి 21(సూర్యరేఖ)**డిసెంబర్ 2024 మస్టర్ల ప్రతిపాదికన సుదీర్ఘకాలంగా యాక్టింగ్ నిర్వహిస్తున్న కార్మికులకు వెంటనే ప్రమోషన్లను భర్తీ చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి,అల్లి రాజేందర్,లు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత సంవత్సరం సెప్టెంబర్ లో భర్తీ చేసిన యాక్టింగ్ ప్రమోషన్లకు డిసెంబర్ 2023 మస్టర్ల ప్రాతిపదికన తీసుకొని భర్తీ చేయడం జరిగిందని,చాలామందికి యాక్టింగ్ మస్టర్లు లేకపోవడంతో అర్హత సాధించక యాక్టింగ్ పోస్టులు పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. నూతన ఖాళీలను డిసెంబర్ 2024 వరకు జోడించి అన్నీ కలిపి భర్తీ చేయాలని కోరుతూ శుక్రవారం మందమర్రి ఏరియా ఎస్ఓటు జిఎం విజయప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీలు సందీప్,రాజ్ కుమార్,కుమార్ యాదవ్, మహేందర్, గట్టు నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించండి..



**కాసిపేట,ఫిబ్రవరి 21(సూర్యరేఖ)** ఈ నెల 27 న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ క్యాతం వెంకటరమణ,లు పెద్దనపల్లి గ్రామంలో పట్టభద్రుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు.శుక్రవారం గ్రామంలోని పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి అభ్యర్థి అంజిరెడ్డికి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్,ఎమ్మెల్సీ పచ్చీస్ ప్రభారీలు సూత్రాల కార్తీక్,చొప్పదండి విష్ణువర్ధన్, లవడం మహేందర్,మంచిర్యాల జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కమల,బెల్లంపల్లి అడ్వకేట్ లీగల్ కన్వీనర్ నల్లుల సంగీత,స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత ఫోన్ కాల్స్ కు వ్యక్తిగత వివరాలు చెప్పవద్దు..

**రామయంపేట సిఐ వెంకట రాజాగౌడ్**



**రామయంపేట,ఫిబ్రవరి 21** ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు బాగా పెరిగిపోయాయి. ముఖ్యంగా రామయంపేటలో గత ఆరు నెలల కాలంలో 6 కేసులు నమోదు కాగా 7 లక్షల పైగా డబ్బులు సైబర్ నేరగాళ్లు కాజేయడం జరిగింది.ఈ విషయంలో మా శాఖ ఎప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తుంది.అంతేకాకుండా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంతో పాటు అపరిచిత ఫోన్ కాల్స్ వస్తే తమను సంప్రదించాలని చెప్పడం జరుగుతుంది.ఒకవేళ బ్యాంకులో నుండి డబ్బులు సైబర్ నేరగాళ్లు కాజేస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ సంప్రదించి టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు.ఈ విషయంలో ఎంత నమ్మదగిన వ్యక్తి అయిన తమ బ్యాంకుకు సంబంధించిన గాని ఇతర లావాదేవీల వివరాలు ఇవ్వవద్దని సూచించారు.

## నేడు కామారెడ్డికి బండి సంజయ్..



**కామారెడ్డి,ఫిబ్రవరి 21(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రానికి శనివారం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర మంత్రి భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కామారెడ్డి శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి పట్టా బద్రుల ఆత్మీయ సమ్మేళయానికి ముఖ్య అతిథిగా వస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు కావున కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు బృందావన్ గార్డెన్ లో ఈ కార్యక్రమం ఉంటుందని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి తెలిపారు

# చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధుల వరద







## కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

## చిల్కానగర్ కు స్టాండింగ్ కమిటీలో

## రూ.6 కోట్ల నిధులు మంజూరు

**ఉప్పల్,ఫిబ్రవరి 21(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కు మరోసారి భారీగా నిధులు మంజూరయ్యాయి.ఈసారి ఒకటో రెండో కోట్లు కాదు ఏకంగా రూ.6 కోట్ల నిధులు మంజూరయ్యాయని, చిల్కానగర్ చౌరస్తా వివేకానంద విగ్రహం నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్ కొరకు 6 కోట్ల రూపాయల నిధులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి స్టాండింగ్ కమిటీలో ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించారు. చిల్కానగర్ డివిజన్ ప్రధాన రహదారి వివేకానంద స్టాచ్యూ నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్ బాగా దెబ్బతిన్నదని నూతన స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ ఏర్పాటు చేయాలని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని కోరిన వెంటనే ఎమ్మెల్యే మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో చిల్కానగర్ డివిజన్ కి స్ట్రాం వాటర్ పైప్ లైన్ కొరకు నిధులు శాంక్షన్ చేయాల్సిందిగా కోరడం జరిగింది.వెంటనే స్పందించిన జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీలో చిల్కానగర్ డివిజన్ ప్రధాన రహదారి స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ కొరకు రూ.6 కోట్లలు మంజూరు చేయడం జరిగింది.అనంతరం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ అను నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని, వారు పెట్టిన ప్రతిపాదనను వెంటనే మంజూరు చేస్తానని తెలిపారు.ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ... జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గతంలో వైకుంఠ ధామం కొరకు రూ.3 కోట్లల నిధులు మంజూరు చేశారని,ఈసారి రూ.6 కోట్లు చిల్కానగర్ డివిజన్ కి మంజూరు చేసినందుకు వారికి చిల్కానగర్ డివిజన్ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.చిల్కానగర్ డివిజన్ కి నిధుల మంజూరు విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి చిల్కానగర్ డివిజన్ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ తెలిపారు.

# సిసి కెమెరాలతో నేరాల నియంత్రణ..





## సర్కిల్ సిఐ శశిధర్ రెడ్డి

**మందమర్రి,ఫిబ్రవరి 21(సూర్యరేఖ).** నేరాల నియంత్రణ,కేసు చేదనలో సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని,స్వీయ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి కోరారు.మందమర్రి పట్టణంలోని అంగడి బజార్ ఏరియాలో పట్టణ సీఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులకు నెల రోజుల క్రితం సీసీ కెమెరాల ఆవశ్యకతపై అవగాహన కల్పించగా,కాలనీవాసుల సహకారంతో 4 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోగా శుక్రవారం పట్టణ సిఐ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసు సిబ్బందితో సమానమని,లా అండ్ ఆర్డర్ నిర్వహణలో సీసీ కెమెరాలు కీలకమని,ఏదైనా ఘటన జరిగినప్పుడు నిందితుల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకంగా ఉంటున్నాయని అన్నారు.సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని,ఒకవేళ ఏ చిన్న సంఘటన జరిగిన సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని,కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాల సాక్షాలు ఎంతో ఉపయోగపడతాయనీ తెలిపారు.కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, సీసీ కెమెరాలు 24 గంటలు ప్రజలకు రక్షణ కల్పిస్తాయని తెలిపారు.సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేసిన కాలనీవాసులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శివనీతి రాజశేఖర్,కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు





**ఉప్పల్,ఫిబ్రవరి 21 (సూర్యరేఖ)** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కుమారి గాత్రిని మాతృభాష గొప్పదనంపై గీతాన్ని ఆలపించడంతో సభారంభం జరిగింది. ప్రిన్సిపాల్,డాక్టర్ కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా,తెలుగు సహాయాచార్యులు,జల్దా విశ్వనాథ్ కుమార్ సమన్వయం చేశారు.ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ. భాషా వైవిధ్య పరిరక్షణ మనందరి బాధ్యత అన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి తెలుగు సహా ఆచార్యులు డాక్టర్ పి.విజయ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు."మాతృభాషతో ఉపాధి అవకాశాలు" అనే అంశంపై ఆయన ప్రసంగించారు. బోధన, పత్రికలు, ప్రసార రంగం,సృజన రంగం, అనువాదం, ప్రచారం,ప్రజా సంబంధాలు,ప్రభుత్వపాలన, వ్యాపార, దౌత్య,పర్యాటక రంగాలలో భాషా నైపుణ్యాలు గల వారికి విస్తృత ఉపాధి అవకాశాలు కలవని పేర్కొన్నారు. నివేదికా రచన, వ్యాసరచన, లేఖా రచన,గీత,కవిత్వ రచన, అంతర్జాల బ్లాగుల రచన చేయగల వారికి అనేక అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ. భాష మన వ్యక్తిత్వానికి చిరునామా అనీ,భాష మన సాంస్కృతిక వాహిక అనీ బహుభాషల అధ్యయనంతోనే భవిష్యత్తు అన్నారు.ఆంగ్ల సహా ఆచార్యులు డా.జి.తిరుపతయ్య మాట్లాడుతూ... భాష మన అస్తిత్వ పత్రీక అనీ,భాష కోసం జరిపిన ఆత్మగౌరవ పోరాటాలను చరిత్ర మరవదన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్,డా. సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ,డా.ఎస్ యమున, డా.వి.చంద్రకళ,మమత తదితరులు హాజరుకాగా, తెలుగు అధ్యాపకులు పి.ధనలక్ష్మి వందన సమర్పణ చేశారు.



## విద్యుత్ బకాయిలు వినియోగదారులు సకాలంలో చెల్లించాలి

**డిఈ రత్నాకర్ రావు**



**బండ్లగూడ,ఫిబ్రవరి 21** విద్యుత్ బిల్లులు బకాయిలు ఉన్న వినియోగదారులు వెంటనే చెల్లించి సంస్థకు తోడ్పాటున అందించాలని రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ డిఈ రత్నాకర్ రావు సూచించారు. శుక్రవారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో అధికంగా విద్యుత్ బిల్లులు బకాయి ఉన్న మీటర్లను అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా డిఈ రత్నాకర్ రావు మాట్లాడుతూ. ప్రభుత్వము కోట్లాది రూపాయలు వెచ్చించి నాణ్యమైన,నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని అందుకోసం వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులను ప్రతినెల విధిగా చెల్లించాలన్నారు. విద్యుత్తు బిల్లులు చెల్లించినట్లయితే సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవటానికి దోహదపడుతుందన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఢిల్లీలో ఘన విజయం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం..

**రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్**



**ఉప్పల్, ఫిబ్రవరి 21(సూర్యరేఖ)** రామంతపూర్ మెయిన్ రోడ్డులో ఢిల్లీ మహిళా ముఖ్యమంత్రిగా ఆర్యవైశ్య ముద్దుబిడ్డ రేఖాగుప్తా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ వైశ్య సంఘం అధ్యక్షులు భువనగిరి శ్రీనివాసులు గుప్త,ఐవిఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంభు పాండయ్య గుప్త,నాగేష్ గుప్తా,సతీష్ గుప్తా, రాజు గుప్తా,వాసుగుప్త, శ్రీనివాస్ గుప్తా, కొండయ్య గుప్తా,మంజునాథ్ గుప్తా,దారం వెంకటేష్ గుప్తా, కైలాస గుప్తా,దర్గయ్య గుప్తా, తిరుపతి గుప్తా, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండ్లు పంపిణీ చేశారు.

## వరి కాండం తొలుచు పురుగు నివారణకు జాగ్రత్తలు





**మందమర్రి,ఫిబ్రవరి21(సూర్య రేఖ)** వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి రైతులకు అవగాహన కల్పించారు. శుక్రవారం మందమర్రి మండలం నార్లాపూర్ గ్రామంలోని రైతులను కలిసి వరి మొగి పురుగు నివారణకు లోతైన దుక్కులు చేయడం వల్ల ఆనేలలో ఉన్న నిద్రవస్తా దశలో చనిపోతాయని,పంటలపై సకాలంలో తగినటువంటి చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు.అలాగే పంటల సాగును కచ్చితంగా లెక్కించేందుకు ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వేలో మండలంలోని రైతులు భాగస్వామ్యం కావాలని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన



**మందమర్రి,ఫిబ్రవరి21 (సూర్య రేఖ)** మధ్య తరగతి ప్రజల సొంతింటి కళను సాకారం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు రావడంతో శుక్రవారం మండలంలోని పొన్నారం గ్రామ పంచాయతీలో ఇండ్ల లబ్దిదారులతో గ్రామ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్,హౌజింగ్ కార్పొరేషన్ బన్సీ లాల్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.రాజేశ్వర్లు పాల్గొని ఇండ్ల నిర్మాణంలో పాటించవలసిన నియమ నిబంధనలను ఇండ్లు మంజూరైన లబ్దిదారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి,ఇండ్ల లబ్దిదారులకు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాత ఆలయ వార్షికోత్సవ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి







**రామయంపేట,ఫిబ్రవరి 21(సూర్యరేఖ)** హవేలి ఘన్పూర్ మండలం లింగసన్ పల్లి తాండలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాత ఆలయ వార్షికోత్సవ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిని గ్రామ నాయకులు సాదరంగా ఆహ్వానించి,ఆలయ ప్రాంగణంలో సేవాలాల్ ఆలయ పూజారుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్సీకి పూజారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి తాండా ప్రజలు ఎమ్మెల్సీని శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ. తాండా ప్రజలు అందరూ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ,ఆలయ పూజారి దుల్యా నాయక్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రావు, తాజా మాజీ సర్పంచులు రమేష్ నాయక్,శ్రీను నాయక్, బీఆర్ఎస్ పార్టీ తండా అధ్యక్షులు బాబు నాయక్, మాజీ ఎంపిటిసి సూర్య నాయక్,కిషన్ నాయక్,జీవుల నాయక్ రాజ్య నాయక్,వినోద్ నాయక్ మోహన్ నాయక్,తరుణ్ నాయక్, తాండ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సింగరేణి వ్యాప్తంగా బలపడుతున్న సిఐటియు యూనియన్..






**మందమర్రి,ఫిబ్రవరి 21(సూర్యరేఖ).**హక్కుల సాధన కోసం సింగరేణి కార్మికుల పక్షాన నిస్వార్థంగా రాజీలేని పోరాటాలను నిర్వహిస్తూ సింగరేణి వ్యాప్తంగా సిఐటియు బలమైన కార్మిక సంఘంగా అవతరించిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి అన్నారు. మందమర్రి ఏరియాలోని కాసిపేట1 గని కార్మికులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. అవినీతి పైరవీలు లేకుండా నిజాయితీగా యాజమాన్యంపై పోరాడుతున్న సిఐటీయును కార్మికులు మరింతగా ఆదరించాలని కోరారు.సింగరేణి వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో సొంతింటి కలపై చేస్తున్న పోరాటంతో పాటు ఏరియాలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ప్రధాన ప్రతిపక్ష యూనియన్ గా సిఐటియు చేపడుతున్న ఆందోళనలను గమనిస్తున్న కార్మికులు,ఇతర యూనియన్ లకు చెందిన కార్మికులు సిఐటియు యూనియన్ లో చేరడంతో ప్రత్యమ్యాయంగా సిఐటియు సింగరేణి వ్యాప్తంగా బలపడుతున్నదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో గనులపై బాట కంపెనీ బూట్లు ఇప్పిస్తామని చెప్పిన నాయకులు ఇప్పుడు పాత కంపెనీకి చెందిన బూట్లు ఇస్తున్నప్పటికి యాజమాన్యాన్ని ఎందుకు అడగటం లేదని ప్రశ్నించారు.కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం కృషి చేయాలని,లేని పక్షంలో సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామన్నారు.ఈ సందర్భంగా కాసిపేట 1 గనికి చెందిన అమీర్,నవీన్ లు యూనియన్ లో చేరగా వారికి ఆయన కండువాలు కప్పి యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ దెబ్బటి తిరుపతి,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ నాగవెల్లి శ్రీధర్, కందుగుల రమేష్,ఏరియా సీనియర్ నాయకులు అలవల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# కోదండరాం వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

ఐఎంఏ.



**కామారెడ్డి,ఫిబ్రవరి 21( సూర్యరేఖ)** ఎమ్మెల్సీ కోదండరాం వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని కామారెడ్డి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖ పేర్కొంది.ఆర్.ఎం.పి పిఎంపి లకు శిక్షణ ఇచ్చేలా ప్రయత్నిస్తామని ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ... ఆర్.ఎం.పి పి.ఎం.పి ఆత్మగౌరవ సభలో ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ...వారికి శిక్షణ ఇచ్చేలా ప్రయత్నిస్తామని పేర్కొనడం సబబు కాదని అన్నారు. తాము 8 ఏళ్లు కష్టపడి చదివి వైద్యులమయ్యామని వారికి మాత్రం మూడు నెలలు శిక్షణ ఇస్తే సరిపోతుందా అని డాక్టర్లు ప్రశ్నించారు.ఎన్ఎంసి 34 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకునేకి ప్రాక్టీస్ చేయాల్సి ఉంటుందని వారు అన్నారు.కానీ గ్రామాల్లో ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా ఆర్ఎంపీలు ఎలా చికిత్స చేస్తారని వారు ప్రశ్నించారు.గ్రామాల్లో ఫస్ట్ ఎయిడ్ పేరుతో అమాయకుల ప్రాణాలతో వారు చెలగాటమాడుతున్నారని వారు అన్నారు. ఆత్మగౌరవ సభలో ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడిన తీరు బాధాకరమని వారు పేర్కొన్నారు.వెంటనే వారి మాటలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.కాగా కామారెడ్డి జిల్లాలో రిజిస్ట్రేషన్ లేని వైద్యశాలలు పుట్టగొడుగుల్లా వెలసి అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.ఈ సమావేశంలో ఐఎంఏ ప్రధాన కార్యదర్శి అరవింద్, సభ్యులు మల్లికార్జున్,గీరెడ్డి,రవీందర్ రెడ్డి,రమేష్ బాబు చంద్రశేఖర్, ఉమా రెడ్డి,నవీన్,రమేష్,రవి కిరణ్ తో పాటు వైద్యులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ను ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా సెషన్స్ కోర్టు జడ్జ్ సిహెచ్ పంచాక్షరి



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 21** కమ్యూనిటీ రేడియేషన్ సెంటర్ల ద్వారా ప్రజలు డబ్బులు సమయం వృధా చేసుకోకుండా సమస్యలను పరిష్కరించుకోవచ్చని రంగారెడ్డి జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి,తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు,కార్యదర్శి సిహెచ్ పంచాక్షరి అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ వాసుదేవారెడ్డినగర్ కాలనీలో నాంపల్లి శ్రీకాంత్,శంకర్ల ఆధ్వర్యంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ కమ్యూనిటీ మీడియా సెంటర్ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పంచాక్షరి సెంటర్ ను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...ఈ సందర్భంగా ఈ సెంటర్ల ద్వారా కేసులను సులువుగా పరిష్కరించుకోవచ్చని వివరించారు.ప్రజలకు వివిధ సమస్యలపై ఇక్కడ పరిష్కరించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడనిందన్నారు.ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఏవో, సీనియర్ జడ్జి కళార్చన,రంగారెడ్డి జిల్లా డిఎల్ఎస్ సెక్రటరీ,సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీదేవి,ఇతర జిల్లాల న్యాయమూర్తులు అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై ట్రైనింగ్ పొందిన ఏవియేషన్ సెంటర్ సభ్యులు రామారావు,సురేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో విషాద ఘటన



**కామారెడ్డి,ఫిబ్రవరి21(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండలం రామేశ్వర్ పల్లె గ్రామానికి చెందిన కుడికెల బాలచంద్రం తన కూతురు కనకమాలక్ష్మి వివాహం శుక్రవారం బిటిఎస్ చౌరస్తా సమీపంలో ఉన్న ఓ ఫంక్షన్ హాల్లో పెళ్లి జరిగింది.మంగళ వాయిద్యాల మధ్య వివాహం జరుగుతున్న సమయంలో పెళ్లికూతురు తండ్రి తండ్రి బాలచంద్రం అనారోగ్యానికి గురై చేయి లేవకుండా పడిపోయింది.అయితే మంగళసూత్రం కట్టడానికి ఇంకా కొన్ని క్షణాలు మిగిలి ఉండడంతో చేసేదేమీ లేక వరుడి కాళ్లు తల్లి కడిగినప్పటికీ ఆ తర్వాత జరగాల్సిన తంతును వారి కుటుంబ సభ్యులు పూర్తి చేశారు.అలాగే అనారోగ్యానికి గురైన తండ్రిని కుటుంబ సభ్యులు స్నేహితులు కలిసి వాహనంలో కామారెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్తుండగా పెళ్లికూతురు తండ్రి మృతి చెందాడు.కూతురు పెళ్లి చూడకుండానే తుది శ్వాస విడవడం తండ్రి మరణ వార్త పెండ్లి ఫంక్షన్ లో ఉన్న వారందరికీ తెలియడంతో వారంతా ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయారు.ఎంతో ఆడంబరంగా పెళ్లి చేసినప్పటికీ ఆ పెళ్లి చూడకముందే తండ్రి మృతి చెందడం కుటుంబంలో తీరని విషాదాన్ని దుఃఖాన్ని మిగిల్చింది మృతుడికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.పెళ్లికి హాజరైన వారంతా సాయంత్రం అంతక్రియలో పాల్గొన్నారు.

## అనుకున్నది సాధించాలంటే కృషి తప్పనిసరి..

**టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎం.లక్ష్మీనివాస్**





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 21** విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలంటే ఆదిశగా అడుగులు వేస్తేనే సాధ్యమవుతుందని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ఎం.లక్ష్మీనివాస్ అన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టిఎస్ఎస్ఓ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు ప్రేరణ సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎం.లక్ష్మీ నివాస్ విద్యార్థులకు పలుసూచనలు చేశారు.అనంతరం లక్ష్మీనివాస్ మాట్లాడుతూ.. యద్భావం తద్భవతి అని మొదలుపెట్టారు.అంటే మీరు ఎంత ఉన్నతంగా ఆలోచిస్తారో అంత గొప్ప లక్ష్యాలను చేరుకుంటారు అని వ్యాఖ్యానించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాల ను నిర్దేశించుకొని ప్రణాళిక బద్ధంగా చదువుతూ గొప్ప లక్ష్యాల ను చేరుకోవాలన్నారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచనలు చేయాలన్నారు.కష్టపడి చదివితేనే ఉన్నత మార్కులను సాధించవచ్చని అన్నారు.ఏమి చేసినా కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని అప్పుడే అనుకున్నది సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ నాయకులు రఘు ముదిరాజ్,సుధాకర్,రాజేంద్రనగర్ క మిటీ సభ్యులు ప్రిన్సిపల్ సుధారాణి,వైస్ ప్రిన్సిపల్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవనోపాధి నైపుణ్యాభివృద్ధితోనే సాధ్యం..

**ఎన్ఐఆర్ డి అండ్ పిఆర్ లో జరిగిన సెమినార్ లో ఐఎఫ్ పిఆర్ రీసెర్చ్ ఫెలో డాక్టర్ సుధా నారాయణన్**




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 21** జీవనోపాధి కి నైపుణ్యాభివృద్ధి ఎంతో దోహదం చేస్తుందని ఐఎఫ్ పిఆర్ రీసెర్చ్ ఫెలో డాక్టర సుధా నారాయణన్ చెప్పారు.ప్రపంచం డిజిటలైజేషన్ వైపు పరుగులు పెడుతుందని ఆ దిశగా కావలసిన నిపుణతను విద్యావంతులు పెంపొందించుకోవాలని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.శుక్రవారం రాజేంద్రనగర్ లోని ఎన్ఐఆర్ డి అండ్ పిఆర్ లో ప్రారంభమైన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు,అవకాశాలు,సవాళ్లు అనే అంశపై రెండురోజుల సెమినార్ లో శుక్రవారం ఆమె కీలక ప్రసంగం చేశారు.డాక్టర్ నారాయణన్ మహాత్మాగాంధీ ఎన్ఆర్ఈ జిఎస్ మొక్క గత, వర్తమానం,భవిష్యత్తు గురించి వివరించారు.డాక్టర్ సి.ధీరజ్ ప్రతినిధులకు స్వాగతం పలికి సెమినార్ రూట్ మ్యాప్ వివరించారు.అలాగే ఎన్ఆర్ ఈ జిఎస్ అబ్స్ట్రాక్ట్ పుస్తకాన్ని ఈ సందర్భంగా విడుదల చేశారు.రెండు రోజుల పాటు కొనసాగే ఈ సెమినార్ ఎన్ఐఆర్ డి అండ్ పిఆర్ లోని వేతన ఉపాధి, జీవనోపాధి కేంద్రం (సిడబ్ల్యూఈఎల్) చెందిన డాక్టర్ సోనాల్ మోబర్ రాయ్,డాక్టర్ సి.ధీరజ్,డాక్టర్ దిగంబర్.ఎ.చిమన్ కర్ సమన్వయకర్తలుగా వ్యవహిస్తున్నారు.సెమినార్ లో ఉపాధి అవకావాలు, ఎదురయ్య సవాళ్లతో పాటు జీవనోపాధి, వాతావరణ మార్పులు,డిజిటల్ పాలన, నైపుణ్యాభివృద్ధి,లింగ సమానత్వం,ఎస్ డిజిలపై చర్చించారు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న విద్యావేత్తలు,అభ్యాసకులు నైపుణ్యాభివృద్ధి,లింగ సమానత్వం,సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో కూడిన ఆరు థీమ్ ల పరిశోధన పత్రాలను సమర్పించారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అధికారుల నిర్లక్ష్యానికి ఇబ్బందులు పడుతున్న ప్రజలు..!

గగన్ పహాడ్ బస్తీలో అపరిశుభ్రత కారణంగా తీవ్రదుర్గంధం వెదజల్లుతున్న వైనం..

రోడ్లపై ఎక్కడబడితే అక్కడ చెత్త వేస్తుండడంతో ముక్కు పుట్టలు అదిరే దుర్వాసనతో బయటకు వెళ్లలేని పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రజలు..

చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు,అధికారులు..

సమస్య పరిష్కరించాలని కోరుతున్న ప్రజలు





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 21** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అధికారుల నిర్లక్ష్యం తారస్థాయికి చేరింది.అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు సైతం చూసి చూడనట్లు ఉంటుండడంతో ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారు.వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టకుండా చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలే వేసవి కాలం రావడంతో స్థానికంగా దోమలు పెరిగిపోతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు.సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్ బస్తీలో సమస్యలు తీష్ట వేయడంతో దోమలు విపరీతంగా పెరిగాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.సర్కిల్ పరిధిలో గగన్ పహాడ్ లో గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ పొంగిపొర్లడం,చెత్తాచెదారం ఓపెన్ ప్లాట్లు,రోడ్డుపైనే వేయడంతో స్థానికంగా తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో పాటు దోమలు వృద్ధి చెంది తీవ్ర అనారోగ్యాలకు గురిచేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.సమస్యను పరిష్కరించాలని ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంత జరుగుతున్న అధికారులు కనీసం పట్టించుకోకపోవడం బాధాకరమని ప్రజలు ఆరోపించారు.దీంతో పాటు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ,స్థానిక కార్పొరేటర్,లు సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవడం లేదని,దీంతో ఏళ్ల తరబడి సమస్యను భరించాల్సి వస్తుందంటూ ప్రజలు తెలుపుతున్నారు.అధికారులు, ప్రజాప్రతినిదుల నిర్లక్ష్యం తమకు శాపంగా మారిందని ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకొని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**విషపూరిత జ్వరాలతో అల్లాడిపోతున్న స్థానికులు..!**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ గగన్ పహాడ్ బస్తీలో డ్రైనేజీ వ్యవస్థ తీవ్ర ఇబ్బందిగా మారిందని ప్రజలు తెలుపుతున్నారు.దీంతో అనారోగ్యాలకు గురై ఆసుపత్రుల పాలవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ కారణంగా మంచినీరు కలుషితంగా మారి నిత్యం రోగాలకు గురవుతున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు.
అంతేకాకుండా గతంలో గగన్ పహాడ్ బస్తీలో అతిసార వ్యాధి సోకి నలుగురు మృతి చెందిన విషయం గుర్తుచేసుకొని ఆందోళన చెందుతున్నారు.అధికారుల నిర్లక్ష్యానికి ఇంకా ఎంతమంది బలి కావాలంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధికారుల తీరు మార్చుకొని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే,స్థానిక కార్పొరేటర్లు..**

స్థానికంగా సమస్యలు ఎదురైతే పరిష్కరించాల్సిన అధికారులు మౌనంగా ఉంటుండడంతో కనీసం ప్రజా ప్రతినిధులైన తమ సమస్యను పరిష్కరిస్తారని గగన్ పహాడ్ ప్రజలు ఆశిస్తే అది కూడా నిరాశగానే మిగిలిందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.స్థానిక సమస్య పరిష్కారానికి పూనుకోవాల్సిన ప్రజాప్రతినిధులు సైతం తమ బస్తీలో ఈ సమస్య లేదు కదా తమకేం పట్టిందిలే అనే చందంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు తెలుపుతున్నారు.స్థానికంగా ఎమ్మెల్యే కార్పొరేటర్లు ఉంటున్నప్పటికీ తమ సమస్యలకు మాత్రం మోక్షం రావడం లేదని ఆవేదనకు గురవుతున్నారు.ప్రజాప్రతినిధులు చొరవ చూపితే తమ సమస్య ఇట్టే పరిష్కారం అవుతుందని ప్రజలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తుండడం గమనార్హం.

# గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం..



**శివంపేట్,ఫిబ్రవరి 21(సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని ఉసిరికపల్లి,భీమ్లాతాండ, శంకర్ తాండ,పాంబండ, పోతులబోగూడ గ్రామాల మీదుగా రోడ్డు రావాలని మా గ్రామస్తుల కల,నేడు ఆ కల నిజమైన వేళ అని,అందుకు కారణం మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని భారతీయ జనతా పార్టీ యువ నాయకులు అశోక్ సాదుల తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని,అది ప్రస్తుతం నెరవేరిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.గతంలో ఈ రోడ్డు బాగలేక ప్రమాదాలు జరిగి చాలామంది చనిపోయారని,పోతులబోగూడ నుండి నవాబుపేట వరకు రోడ్డు కావాలని అశోక్ సాదుల చాలా సంవత్సరాల నుండి ఉద్యమాలు,పోరాటాలు భిక్షాటన చేయడం జరిగిందని తెలిపారు.అలాగే రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు,నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, లను కలిసి రోడ్డు సమస్యను వివరించారు. గతంలో కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్,లను కలిసి అశోక్ సాదుల ప్రజా సంగ్రామ యాత్రకు గ్రామ ప్రజలను భారీ ఎత్తున తీసుకెళ్లి రోడ్డు సమస్య గురించి వివరించి వినతి పత్రాలను అందజేయడం జరిగింది వారు వెంటనే స్పందించి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనలో భాగంగా సిఆర్ఎఫ్ సెంట్రల్ రోడ్ ఫండ్స్ లో నుండి ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని,నిధులు మంజూరైన కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ దొరకడం లేదని,కాలయాపన చేయడం జరిగింది. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్డు పనులు మొదలైన నత్త నడకన సాగుతున్నాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావుని అశోక్ కలిసి నిధులు మంజూరైన కూడ పనులు నత్తనడకన సాగుతున్నాయని ఎంపీకి వివరించగా అధికారులతో ఆఫీసర్లతో మాట్లాడి రోడ్డు పనులు వేగవంతం చేపించి పూర్తి చేపించడం జరిగిందన్నారు.ఆయన ఇన్నాళ్లు చేసిన కృషికి ఫలితం దక్కిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.గ్రామస్తుల తరఫున దేశ ప్రధాని నరేంద్ర మోడీ,మెదక్ ఎంపీ రఘునందన్ రావు,లకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అలాగే చండీ,భోజ్య తాండ,రెడ్యా తాండ,గోమారం, లచ్చిరెడ్డిగూడెం,నవాబ్ పేట్ గ్రామాల మీదుగా రోడ్డు పనులు త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని తెలియజేశారు.అది పూర్తయిన వెంటనే గోమారంలో మన ప్రధాని నరేంద్ర మోడీకి పెద్ద ఎత్తున పాలాభిషేకం చేస్తామని అన్నారు.

# చిన్నతనం నుంచే ఆరోగ్యకరమైన ఆహారం పట్ల అవగాహన పెంచుకోవాలి





**ప్రస్తుత యువత జంక్ ఫుడ్ లకు దూరంగా ఉండాలి..**

**ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించుకోవాలి..**

**ఫుడ్ ఫెస్టివల్ లో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్,ఫిబ్రవరి 21** చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.ఆరోగ్యకరమైన ఆహారం పట్ల అవగాహన ఉండాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు.శుక్రవారం శంషాబాద్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు రకాల ఆధునిక సాంప్రదాయ వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు.అంతేకాకుండా ఆయా వంటకాలకు సంబంధించిన ప్రత్యేకతలు,లాభాలను వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ఆహార పదార్థాలను పరిశీలించి వాటి ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...నేటి యువత ప్రస్తుతం ఫుడ్ విషయంలో జాగ్రత్త పాటించాలని అన్నారు.జంక్ ఫుడ్ మాయలో పడి ఆరోగ్యకరమైన ఆహారాన్ని భుజించడం మానేశారని అన్నారు.దీంతో పలు రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు.తన యవ్వనంలో తాను తిన్న ఆహారపు విషయాల గురించి విద్యార్థులతో పంచుకున్నారు.జంక్ ఫుడ్ కు ప్రస్తుత యువత దూరంగా ఉండి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం వల్ల ఆరోగ్యకరమైన



ఆహారపు అలవాట్ల గురించి తెలుస్తుందని అన్నారు.ఈ మేరకు చర్య తీసుకున్న కళాశాల సిబ్బందికి విద్యార్థులను ఆయన అభినందించారు.

## నిజాంపేట శివారులో బులోరా వాహనం బోల్తా

**కార్మికుడు మృతి..**



**రామాయంపేట,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** జాతీయ రహదారి 765 డిజే పనులు చేస్తున్న కార్మికులతో వెళ్తుతున్న బోలెరో వాహనం బోల్తా పడి ఒక్కరు మృతి చెందిన సంఘటన నిజాంపేట మండల శివారులో చోటు చేసుకుంది.తోటి ప్రయాణీకులు తెలిపిన వివరాల ప్రకారం..జాతీయ రహదారి 765డిజే పనులు చేస్తున్న 9 మంది కార్మికులతో వెళ్తున్న బోలెరో వాహనం రోడ్డు వెంబడి సైన్ బోర్డు ఏర్పాటు చేయడానికి సిద్దిపేట నుంచి రామాయంపేటకు వస్తున్న క్రమంలో నిజాంపేట గ్రామశివారులోని శిరుక వాగు సమీపంలో బోలెరో వాహనం అదుపు తప్పి బోల్తా పడడంతో కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్కు చెందిన అమ్రేష్(28) అక్కడిక్కడే మృతి చెందాడు.మరో వ్యక్తికి బలమైన గాయలు కావడంతో మిగిలిన 5 మందికి గాయాలు కాగా అందరిని 108 లో సహాయంతో సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.గాయాలపాయలైన కార్మికుల వివరాలు తెలియాల్సి ఉంది.సంఘటననికి పోలీసులు చేరుకొని క్షతగాత్రులను సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై జైపాల్ రెడ్డి తెలిపారుచేస్తున్నారు.

## అమ్మ భాష అమృతం లాంటిది..

**ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం..**

**క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 21**అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం రాజేంద్రనగర్ సర్కిల్లో పరిధిలో ఘనంగా నిర్వహించారు.నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మైలర్ దేవ్ పల్లి డివిజన్,బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా భారత మాతా చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి,మాతృభాష ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి ఈ అంశంపై ప్రసంగిస్తూ...మాతృభాష తల్లి పాల వంటిదని, పరభాషా పోత పాల వంటిదన్నారు.అందమైన లిపి కలిగిన భాష తెలుగు భాష అన్నారు.మాతృభాష మన సంస్కృతికి నాంది అని,దాని పరిరక్షణ మన బాధ్యతగా పేర్కొన్నారు.భారతదేశంలో మాతృ భాషకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. తెలుగు భాషలో శాసనాలు ఉన్నట్లు చెప్పారు.అలాగే చిన్నారులకు ప్రాథమిక స్థాయిల మాతృభాషలోనే విద్యాబోధన అందించాలి అనే సందేశాన్ని అందించారు.క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ...మాతృభాష మన సంస్కృతి, మనకూ భవిష్యత్ తరాలకు వారసత్వంగా అందించాల్సిన ముఖ్యమైన సంపద.అందుకే,ప్రతి ఒక్కరూ తమ భాషను ప్రేమించి,దానిని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలి” అని సూచించారు.అంగన్వాడీ కేంద్రం టీచర్ అనిత మాట్లాడుతూ...నవ యువ యూత్ క్లబ్ మా కేంద్రం నిర్వహించాడం.చాలా సంతోషకార విషయమన్నారు.ఈ సందర్భంగా క్లబ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్,వాడిగాచర్ల మల్లేష్,అంగన్వాడీ టీచర్ అనిత, హెల్పర్ సంగీత,ఇతర సభ్యులు,విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు శుభవార్త








**బెల్లంపల్లి,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** బెల్లంపల్లి బుగ్గ రాజరాజేశ్వరి దేవస్థానానికి ఎంతో కాలంగా రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న భక్తుల కోసం ఎమ్మెల్యే గడ్డం వినోద్,రోడ్డు మార్గం ఏర్పాటు చేశారని కాంగ్రెస్ ప్రచార కమిటీ నాయకుడు నాతరి స్వామి,ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్ తెలిపారు.వారు మాట్లాడుతూ..బెల్లంపల్లి నుండి ఎంతోమంది ఎమ్మెల్యేలుగా గెలిచి ఎంతో ప్రాచీనమైన మన బుగ్గ రాజరాజేశ్వరి దేవస్థానానికి ఎవరు కూడా న్యాయం చేయలేదని,భక్తులు తారు రోడ్డు నుండి ధూళితో దుబ్బతో అన్ని బాధలు అనుభవించుకుంటూ భక్తులు గుడి దాక చేరే వారిని,ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ గెలిచిన వెంటనే బుగ్గ రాజరాజేశ్వరి దేవస్థానానికి దర్శించుకుని తప్పకుండా రోడ్డు మార్గం ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందని,ఇచ్చిన మాట ప్రకారంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఫారెస్ట్ నుండి పర్మిషన్ లేట్ అయిన, శివరాత్రికి ముందే భక్తులకు రోడ్డు మార్గం పూర్తి చేసి రోడ్డు ఓపెనింగ్ ఉంటుందని, తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు గడ్డం వినోద్ ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాతరి స్వామి,బండి ప్రభాకర్ యాదవ్ కే రామ చందర్,మాజీ మార్కెట్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజువల్ ఫీస్ట్ గా 'హరిహరవీరమల్లు' సాంగ్ ప్రోమో



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' నుండి సెకండ్ సింగిల్ 'కొల్లగొట్టినాదిరో' ఫిబ్రవరి 24న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. కథానాయకుడు పవన్ కళ్యాణ్ తో పాటు కథానాయిక నిధి అగర్వాల్ పై ఈ పాటను నైట్ ఎఫెక్ట్స్ లో చిత్రీకరించారు. విశేషం ఏమంటే... ఇందులో అనసూయ భరద్వాజ్ తో పాటు పూజిత పొన్నాడ కూడా స్పెషల్ అప్పీయరెన్స్ ఇచ్చింది. 'కోర కోర మీసాలతో, కొదమ కొదమ అడుగులతో... కొంటెకొంటె చణుకులతో, కొలిమి లాంటి మగటిమితో... సరసర వచ్చినాడు చిచ్చర పిడుగంటి వాడు' అంటూ సాగే ఈ పాటను చంద్రబోస్ రాశారు. దీనిని ఎం.ఎం. కీరవాణి స్వరపర్చగా, దీనిని మంగ్లీ రాహుల్ సిప్లిగంజ్ రమ్య బెహరా, యామిని ఘంటసాల గానం చేశారు. ఎ.ఎం. రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకరరావు 'హరిహర వీరమల్లు' సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఇది విడుదల కాబోతోంది. తొలి భాగాన్ని మార్చి 28న విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. అయితే బాలెన్స్ ఉన్న చిత్రీకరణ ను పూర్తి చేసే బాధ్యతను ఎ.ఎం. రత్నం తనయుడు జ్యోతికృష్ణ భుజానికి కెత్తుకున్నాడు. పవన్ కళ్యాణ్ పాల్గొనగా నాలుగు రోజుల ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఒక్కటి ఇంకా చిత్రీకరించాల్సి ఉందని, అది మినహా మిగిలిన భాగానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మొత్తం జరుగుతోందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇతర ప్రధాన పాత్రలను బాబీ డియోల్, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి తదితరులు పోషించారు.



# నాని బర్త్ డేన ఫ్యాన్స్‌కు ఇచ్చే కానుక ఏంటంటే...

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ 'హిట్: ది థర్డ్ కేస్'. శైలేష్ కొలను దర్శకత్వంలో 'హిట్' సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న ఈ చిత్రం ఇప్పటికే గ్లింప్స్, పోస్టర్‌లకు మంచి స్పందన లభించింది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యూనిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఈ చిత్ర టీజర్‌కు సంబంధించిన అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. ఈ చిత్రం ఇంటెన్స్ టీజర్‌ను ఫిబ్రవరి 24న నాని పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయబోతున్నారు. ఈ చిత్ర ప్రధాన కథాంశం, నాని పోషిస్తున్న ఫెరోషియస్ అర్జున్ సర్కార్ క్యారెక్టర్ తో పాటు మిగతా పాత్రల గురించి కీలక వివరాలను ఆవిష్కరించడానికి టీం సిద్ధంగా ఉంది. టీజర్ పోస్టర్ లో నాని చేతిలో గొడ్డలి పట్టుకొని, తన పాదాల దగ్గర పడిపోయిన మనుషులతో కమాండింగ్ పోజిషన్ లో కనిపిస్తున్నారు. ఈ బోల్డ్ ఇమేజ్ అతని పాత్ర యొక్క ఫెరోషియస్ అండ్ ఇంటెన్స్ నేచర్ ని తెలియజేస్తోంది. నానికి జోడిగా శ్రీనిధి శెట్టి నటిస్తోంది. దీనికి సాను జాన్ వర్గీస్ డీవోపీ, మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఈ యేడాది మే 1న మూవీ థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది.



# చావా తెలుగులో రిలీజ్ లేనట్టేనా?

ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులో జరగాలన్నట్టు ఒక సినిమాని మల్టీ లాంగ్వేజెస్ లో రిలీజ్ చేయాలనుకున్నప్పుడు వీలైనంత త్వరగా ఆ పని చేసేయాలి. చావా టీమ్ ఈ సూత్రం మర్చిపోయింది. కేవలం హిందీ వెర్షన్ ని విడుదల చేసి ఇతర బాషల నుంచి డబ్బింగ్ కోసం వస్తున్న డిమాండ్ చూసి ఏం చేయాలో అర్థం కాక తల పట్టుకుంటోంది. నిజానికి ఇలా జరగడానికి కారణం లేకపోలేదు. శంభాజీ మహారాజ్ మరాఠా వీరుడు. ఉత్తరాది రాష్ట్రాలు తప్ప బయట వాళ్ళు దీన్ని అంతగా రిసీవ్ చేసుకోరేమోననే అనుమానంతో వెనుకడుగు వేశారు. తేడా కొడితే పబ్లిసిటీ ఖర్చులు కూడా రావని వాళ్లకు తెలుసు. దాంతో ఎందుకొచ్చిన రిస్క్ లెమ్మని చావా అనువాదం చేయకుండా వదిలేశారు. నిజంగా తెలుగులో డబ్ చేసి ఉంటే బ్రహ్మాండమైన ఆదరణ దక్కేదా అంటే ఖచ్చితంగా ఔనని చెప్పలేం. ఎందుకంటే గతంలో జోధా అక్బర్, బాజీరావు మస్తానీ లాంటివి హిందీలో తప్ప మిగిలిన భాషల్లో అద్భుతాలు చేయలేదు. తానాజీ ఒరిజినల్ కే పరిమితమయ్యింది. ఇవే కాదు చావా నిర్మాణ సంస్థ మాడాక్ నిర్మించిన గత చిత్రం స్త్రీ 2 సైతం డబ్బింగ్ కి నోచుకోలేదు. వందల కోట్లు వసూలు చేస్తున్న టైంలోనూ నిర్ణయం మార్చుకోలేదు. సో ఇప్పటికిప్పుడు చావాని డబ్బింగ్ చేసి వదిలితే స్పందన దక్కడం అనుమానమే. ఇక్కడింకో రిస్కుంది. ఇటీవలే గేమ్ ఛేంజర్, స్కై ఫోర్స్ లాంటి ప్యాన్ ఇండియా సినిమాలను వేధించిన హెచ్డీ పైరసీ చావాకు మొదటి రోజే అంటుకుంది. ఆన్ లైన్లో దొంగతనంగా చూసిన వాళ్ళు తక్కువేం లేరు.



# సమాజంలో దురాగతాలపై ఎక్కుపెట్టిన అస్త్రం

'కలర్ ఫోటో', 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి హిట్స్ అందుకున్న లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా' మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ బీట్ పేరుతో వీడియో గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిల ప్రేమించి పెళ్లి చేసుకున్న, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కించారు. టెక్నాలజీ పరంగా ఎన్నో మలుపులు తీసుకుని ముందుకెళుతోన్న నేటి సమాజంలో ఇప్పటికీ ఇలాంటి దురాగతాలు జరుగుతున్నాయా? అని ఫస్ట్ బీట్ వీడియో చూస్తే తెలుస్తోంది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, నందు , రవికృష్ణ, మనీక చిక్కాల, అనూష తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.



# ప్రభాస్ 'స్పిరిట్' కోసం సర్వం సిద్ధం!

ప్రస్తుతం ది రాజా సాబ్, ఫౌజీ ఒకేసారి సెట్ల మీద పెట్టిన ప్రభాస్ ఎప్పుడెప్పుడు స్పిరిట్ మొదలుపెడతాడాని అభిమానులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. బాహుబలి స్టార్, యానిమల్ డైరెక్టర్ కాంబో అంటే ప్యాన్ ఇండియా స్థాయిలో మోత మోగడం ఖాయం. అసలు షూటింగ్ ప్రారంభం కాకముందే దీనికి ఓ స్థాయిలో బిజినెస్ ఎంక్వయిరీలు వస్తున్నాయంటే క్రేజ్ ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. సందీప్ రెడ్డి వంగా ఆల్రెడీ స్క్రిప్ట్ లాక్ చేశాడు. ప్రభాస్ లుక్ కు సంబంధించి స్కెచ్చులు రెడీ అయ్యాయి. డార్లింగ్ ఫ్రీ అవ్వగానే ఫోటో షూట్ చేసి వాటితోనే అనౌన్స్ మెంట్ ఇవ్వాలనే ప్లాన్ ఉందట. తాజాగా వినిపిస్తున్న అప్డేట్ ప్రకారం స్పిరిట్ చిత్రీకరణ మే నుంచి మొదలవ్వొచ్చు. కీలక ఆర్టిస్టుల డేట్లు దొరకని కారణంగా షెడ్యూలింగ్ చేయడం సందీప్ వంగాకు కష్టంగా మారిందట. ప్రస్తుతం ఆ సమస్య పరిష్కారం అయినట్టు చెబుతున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,